


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 27-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 145 పేజీలు : 8 వెల : 1 రూపాయి






## పాక్ దాడికి ప్రతీకారంగా
# మెరుపుదాడి

- తెల్లవారు ఝామున అకస్మాత్తుగా జరిపిన దాడులు
- 21 నిముషాల్లో ఉగ్ర శిబిరాలు బుగ్గిపాలు
- 300 మంది ఉగ్రవాదులు హతం
- వీరోచితంగా పోరాడిన మిరాజ్ జెట్ ఫైటర్స్
- బాలాకోట్, చకోటీ, ముజఫరాబాద్‌లో ఉగ్రశిబిరాలు నేలమట్టం
- విజయోత్సాహంలో వాయుసేన, భారత

శ్రీనగర్: పుల్వామా ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఉగ్రవాద శిబిరాలపై భారత వైమానిక దళం విరుచుకుపడింది. సరిహద్దు నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాద శిబిరాలపై బాంబులతో భీకర దాడి చేసింది. భారత వైమానిక బృందం మంగళవారం తెల్లవారుజామున 3:30 గంటలకు సుమారు వెయ్యి కిలోల పేలుడు పదార్థాలు ఉన్న లేజర్ గైడెడ్ బాంబులతో ఉగ్రక్యాంపులను ధ్వంసం చేసింది. 12 మిరాజ్-2000 జెట్ ఫైటర్స్‌తో ఈ దాడి చేపట్టారు. ఈ నేపథ్యంలో భారత్, పాక్ సరిహద్దులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### వంద శాతం విజయవంతం..

వైమానిక దళం చేపట్టిన ఈ దాడులు వంద శాతం విజయవంతమయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం దాడులు అనుకున్నట్లు జరిగాయని తెలిపారు. వైమానిక దళ ఫైటర్ జెట్స్ ఎల్‌ఓసీ దాటి ఈ దాడులు నిర్వహించాయి. బాలాకోట్, చకోటీ, ముజఫరాబాద్‌లో ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేశాయి. జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఆల్ఫా-3 నియంత్రణ కేంద్రాలను ధ్వంసం చేశాయి. బాలాకోట్‌కు 30 కిలోమీటర్ల దూరం వరకూ బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు సమాచారం.

### పుల్వామా ఉగ్రదాడి జరిగిన 12 రోజులకు..

పుల్వామా ఉగ్రదాడి జరిగిన 12 రోజులకు పాక్ ఉగ్రశిబిరాలపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈ నెల 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో 40మందికి పైగా సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఉరి ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ గతంలో విజయవంతంగా మెరుపుదాడులు తరువాయి 2లో..

## జైషే ఉగ్ర సంస్థ లక్ష్యంగా దాడి చేశాం



### భారత విదేశాంగశాఖ కార్యదర్శి విజయ్ గోఖలే

దిల్లీ: నియంత్రణ రేఖను దాటి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దళం మెరుపు దాడి చేసినట్లు భారత్ ధ్రువీకరించింది. ఈ మేరకు దాడి వివరాలను భారత విదేశాంగశాఖ కార్యదర్శి విజయ్ గోఖలే మీడియా సమావేశంలో వెల్లడించారు.

పాకిస్థాన్ కేంద్రంగా జైషే మహ్మద్ రెండేళ్లుగా క్రియాశీలకంగా పనిచేస్తోంది. బహావల్‌పూర్ నుంచి తరువాయి 2లో..

## భారతదేశం సురక్షితంగా ఉంది

- దేశానికి, జాతికి ఎన్నటికీ తలవంపులు తీసుకురాను
- ఇది ప్రతి భారతీయుడి విజయమే
- సగర్వ భారతావనిని ఆవిష్కరిస్తా
- ప్రధాని నరేంద్ర మోదీ



చురు: భారతదేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, దేశానికి, జాతికి ఎన్నటికీ తలవంపులు తీసుకురానని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. రాజస్థాన్‌లోని చురులో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ, పాక్‌లోని ఉగ్రవాద శిరాలపై భారత వాయిసేన జరిపిన తాజా మెరుపుదాడిని ప్రధానంగా ప్రస్తావించారు. దేశం మేల్కొని ఉందని, ప్రతి భారతీయుడికి విజయం లభిస్తుందని అన్నారు.

ప్రజల మనోగతం, భావోద్వాగాలు తనకు తెలుసనని మోదీ అన్నారు. ఈ దేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, దేశ గౌరవ మర్యాదలను ఇనుమడింపజేస్తామని, ఎన్నటికీ తలవంపులు రానీయమని అన్నారు. సగర్వ భారతావనిని ఆవిష్కరిస్తామని చెప్పారు. ప్రజలు ఓటుతో తమ ప్రభుత్వానికి తరువాయి 2లో..

# మేమంతా మీవెంటే..

## వైమానిక దాడుల తీరు అద్భుతం

కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్

## అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి

కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్

## ముగిసిన అఖిలపక్ష భేటీ



దిల్లీ: ఉగ్రవాదాన్ని అణచి వేసేందుకు భద్రతా బలగాలు తీసుకునే అన్ని చర్యలకు తాము పూర్తిగా మద్దతు ఇస్తామని కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్ తెలిపారు. కేంద్ర విదేశాంగశాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ఆధ్వర్యంలోనే జరిగిన అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత వైమానిక దళం చేపట్టిన మెరుపుదాడులను మేం అభినంది స్తున్నాం. ఉగ్రవాదాన్ని నియంత్రిం చేందుకు మన సైనికులు తీసుకునే ఏ చర్యకైనా మేం పూర్తిగా మద్దతు ఇస్తాం. ఏ ఒక్క పౌరుడి ప్రాణాలు పోకుండా ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దళాలు దాడి జరిపిన తీరు అద్భుతం అని గులాం నబీ ఆజాద్ అన్నారు. అన్ని పార్టీలు ఒకే మాట మీద నిలబడి ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం, భద్రతా బలగాలు చేస్తున్న తరువాయి 2లో..



## గాంధీ శాంతి బహుమతుల ప్రదానం

న్యూదిల్లీ: దిల్లీలోని రాష్ట్రపతి భవన్ దర్బార్ హాల్‌లో మంగళవారం మహాత్మా గాంధీ శాంతి బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. 2015, 2016, 2017, 2018 సంవత్సరాలకు గానూ వీటిని అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. కోవింద్ చేతుల మీదుగా ఈ బహుమతులను అందించారు. కన్యాకుమారిలోని వివేకానంద కేంద్రానికి 2015కి గానూ ఈ అవార్డు దక్కింది. అక్షయ ఫౌండేషన్, సులభ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా 2016 గాంధీ శాంతి బహుమతిని అందుకున్నాయి. ఏకల్ అభియాన్ ట్రస్ట్‌కు 2017కి గానూ, సామాజిక ఉద్యమకారుడు యొహెయి ససకావాకు 2018కి గానూ ఈ బహుమతులు దక్కాయి. అహింసా మార్గంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మార్పునకు కృషి చేసిన వారికి 1995 నుంచి ఈ తరువాయి 2లో..




## ఫ్యాన్ ఆంధ్రాలో స్విచ్ తెలంగాణలో

### ముగిసిన కేబినెట్ సమావేశం



అమరావతి: రాజకీయ పరిణామాలపై ప్రతి స్పందించే విషయంలో మంత్రులు ఉదాసీనంగా వ్యవహ రిస్తున్నారని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తంచేశారు. దీటుగా తరువాయి 2లో..

## భారత వైమానిక దళ సాహసానికి గర్వపడుతున్నాం

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



హైదరాబాద్: పుల్వామా ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రమూక శిబిరాలపై మెరుపు దాడులు జరిపిన భారత వైమానిక దళాన్ని (ఐఏఎఫ్) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తరువాయి 2లో..

# కేంద్ర ప్రభుత్వం సమైక్య స్ఫూర్తిని కాపాడాలి

## - టిడిపి యువనేత శ్రీభరత్

## మోదీ గో బ్యాక్ అంటూ తలపై బుట్టలతో వినూత్న నిరసన

విశాఖసిటీ : కేంద్ర ప్రభుత్వం సమైఖ్య స్ఫూర్తిని కాపాడాలని టిడిపి యువనేత శ్రీభరత్ హితవు పలికారు.. గడిచిన 15 ఏళ్లుగా దక్షిణాది రాష్ట్రాలను కేంద్రప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు కడుతున్న పన్నుల్లో సహేతుకంగా రాష్ట్రాలకు రావల్సిన నిదులు రావడం లేదన్నారు. విభజన చట్టం ద్వారా రాష్ట్రానికి రావల్సిన అన్నింటిని కేంద్రప్రభుత్వం ఇవ్వాల్సిందేనన్న శ్రీభరత్, విశాఖ జి.వి.యం.సి గాంధి విగ్రహం వద్ద ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఏర్పాటు చేసిన 'మోది గో బ్యాక్' నిరశన కార్యక్రమంలో పాల్గొన్నారు. తలపై బుట్టలు పెట్టుకుని కేంద్రప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా పాక్ ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు చేసిన భారత సైన్యాన్ని అభినందించారు. దేశ రక్షణ కోసం వైమానిక దళం సత్తా చాటిన తీరుకు భారతీయులందరు గర్వపడాల్సిన విషయమని తెలిపారు,. నిరసన కార్యక్రమంలో ఎమ్మేల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ.. మోది నిరంకుశంగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. రైల్వే జోన్ ఇవ్వకుండా ప్రత్యేక హోదా హామీని అమలు చేయకుండా విశాఖలో మోది పర్యటించడం తిరిగి ప్రజలను మోసం చేయడానికే అని విమర్శించారు.. విభజన చట్టంలో ఉన్న అంశాలను అమలు చేయకుండా రాష్ట్రంలో విద్యాసంస్థలకు అరకొరా నిధులు ఇచ్చారన్నారు.. ఇలా నిధులు మంజురు చేస్తే 30 ఏళ్లకు కూడా అవి పూర్తి అయ్యే పరిస్థితి ఉండదని వ్యాఖ్యానిం చారు. మోది, జగన్, కెసిఆర్‌లు రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు...



**విభజన హామీలు అమలుచేయాలి**

**టిడిపి యువనేత శ్రీభరత్**

విశాఖ సిటీః విభజన హామిలు అమలు చేయాల్సిన భాద్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని టిడిపి యువనేత శ్రీభరత్ తెలిపారు.. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ఆధ్వర్యంలో మోది విశాఖ పర్యటనను నిరసిస్తూ ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని తూర్పు ఎమ్మేల్యే వెలగపూడి రామక్రిష్ణ బాబుతో కలిసి శ్రీభరత్ సందర్శించారు..

రిలే నిరాహార దీక్ష చేపట్టిన పట్టాబికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేసారు. ఉత్తరాది రాష్ట్రాల నాయకుల ఆధిపత్యంతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే అభిప్రాయం సమాజంలో నెలకోందన్నారు..

అభివృద్ధితో పాటు మనకు రావాల్సిన నిదులు విషయంలో వివక్ష కనిపిస్తుందన్న శ్రీభరత్ విభజన హామీలు అమలు చేయాల్సిన భాద్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వ్యాఖ్యానించారు.. కేంద్రప్రభుత్వం సమైఖ్య స్ఫూర్తితో వ్యవహారించి విభజన హామీలు అమలు చేయాలని కోరారు..





# ప్రారంభమైన విద్యార్థి అభ్యసన సర్వేలు



చోడవరం : రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ, సమగ్ర శిక్షా అభి యాన్ ఆధ్వర్యంలో విద్యార్థి అభ్యసన సాధన సర్వేలు ప్రారంభమైనట్లు మండల వి ద్యా శా ఖా ధి కా రి అచ్యుతరావు తెలియజేసారు. విద్యార్థి అభ్యసన సర్వేలను మంగళవారం 9, 4 తరగతి విద్యార్థులకు గోవాడ, ముద్దుర్తి, లక్కవరం గాంది. గ్రామం జిల్లా పరి షత్తు ఉన్నత పాఠశాలల్లో నిర్వహించా మన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యా ర్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు 27న నిర్వహిస్తామన్నారు. ఈ సర్వేలో భాషా పరీక్షలు, గణితం తదితర పాఠ్యాం శాలపై సమగ్ర ప్రశ్నావళి ఉంటుందన్నారు. విద్యార్థులకు సర్వే పరీక్షలు నిర్వహించిన వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.వి. విశ్వేశ్వరరావు, కె.వి.యం.నాయుడు, రామ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కటౌట్లు, ఫ్లెక్సీలను తొలగించాలి

## తహశీల్దార్ జాన్సన్

రోలుగుంట : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలం లోని గ్రామాల్లో రాజకీయ పార్టీలకు చెందిన కటౌట్లు, ఫ్లెక్సీలను తొలగిం చాలని తహశీల్దార్ జాన్సన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు చెందిన కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను స్వచ్ఛం ధంగా ఆయా పార్టీ వారే తొలగించాలన్నారు. అలా చేయని పక్షంలో తమ సిబ్బం దిచే వాటిని తొలగిస్తామన్నారు. ప్రభుత్వ సంస్థలకు చెందిన ఆస్తులు, కార్యాలయాల వద్ద పార్టీ జెండాలు, కరపత్రాలు, ఇతరత్రా ప్రకటన బోర్డులు, రాజకీయ ప్రాధాన్యతం ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళికి విరుద్దంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. మార్చి 22న జరిగే ఎమ్మెల్యే ఎన్నికల పోలింగ్ వరకు కోడ్ అమల్లో ఉంటుందన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమలజ్యోతి కార్యక్రమం

భీమునిపట్నం : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో కమలజ్యోతి కార్యక్రమం భీమిలీ రూరల్ పరిధిలో చెపలుప్పాడలోజరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా జాతీయ కార్యవర్గ సభ్యురాలు కోడూరి శాంతకుమారి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మా ట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఇందులో అసెంబ్లీ కన్వీనర్ సరిపల్లి అచ్యుత రామమోహన్, అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఉప్పాడ అప్పారావు, నగర కార్యవర్గ సభ్యులు ఆర్.కృష్ణమాచార్యులు,రూరల్ అధ్యక్షుడు వాసుపల్లి బొడయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుజాతికి నవయుగ వైతాళికుడు కందుకూరి

## - ఆంధ్ర భాస్కర సుబ్బారావు



విజయనగరం : తెలుగుజాతికి నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం అని ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, దర్శకుడు ఆంధ్ర భాస్కర సుబ్బారావు అన్నారు. సోమవారం ఉదయం తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో జరిగిన సాహిత్య సభలో పాల్గొని మాట్లాడుతూ కందుకూరి ఆధునికతకు అక్షరాది అని ఆంధ్రసమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంఘ సంస్కర్త, నాటక రంగం కోసం విస్త ృతంగా కృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు. నంది అవార్డు పురస్కార గ్రహీత జొన్నలగడ్డ సీతారామశాస్త్రి మాట్లాడుతూ రంగస్థలం పవిత్రమైన దేవాలయం అని, నాటక రంగం కోసం 65 సంవత్సరాలుగా కృషిచేస్తున్నారని, వందలాది రంగస్థల నటులను తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టిబాబ్జీతో కలసి సుబ్బారావును ఘనంగా సత్కరించి కందుకూరి స్మారక పురస్కారాన్ని ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, ధవళ సర్వేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భైరవభట్ల ఆదిత్య, ప్రముఖ రంగస్థల నటులు శేషారావు, గెద్ద వరప్రసాద్, ఈపు విజయ్‌కుమార్, అడపా రామారావు, పిల్లా రామ్‌ప్రసాద్, హృషీకేశం, పాఠశాల కరస్పాడెంట్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### గొలుగొండ మండలంలో కొత్తగా నమోదైన 636 ఓట్లు

గొలుగొండ : మండలంలో గత రెండు రోజులుగా నిర్వ హించిన ఓటు నమోదు శిబి రాల ద్వారా 636 ఓట్లు కొత్తగా నమోదైనట్లుగా మండల తహ శీల్దార్ విజయ చల మయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన ఓటు నమోదు శిబిరాలలో కొత్త ఓట్ల నమోదు, తొలగింపు, తప్పులు సవరణ, పోలింగ్ బూత్లకు ఓట్లు బదిలీ వంటి కార్య క్రమాలను చేపట్టామన్నారు. మండలంలో ఉన్న 54 పోలింగ్ బూత్‌లలో ఓటు నమోదు శిబిరాల ద్వారా కొత్తగా 636 ఓట్ల నమోదు కాగా 110 ఓట్లు తొలగించడం, 29 ఓట్లు నమోదులో పార పాట్లను సరి చేయడం, 19 ఓట్లను ఒక బూత్ నుంచి మరో పోలింగ్ బూత్‌కు బదిలీ చేయడం చేశామన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

### పాక్ దాడికి ప్రతీకారంగా మెరుపుదాడి

నిర్వహించింది. 2016 సెప్టెంబర్ 29న నియంత్రణ రేఖను దాటి ఏడు ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేపట్టింది.

పాక్ డ్రోన్‌ను పేల్చివేసిన భారత్

ఉగ్రస్థావరాలపై భారత వాయుసేన దాడులు జరిపిన కొన్ని గంటల్లోనే పాక్‌కు చెందిన ఓ డ్రోన్ భారత భూభాగంలోకి చొచ్చుకొచ్చినట్లు సమాచారం. వెంటనే గుర్తించిన భారత బలగాలు మంగళవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో దాన్ని పేల్చివేశారు. గుజరాత్‌లోని కచ్ అంతర్జాతీయ సరిహద్దు వెంట ఉన్న నలియా ఎయిర్ బేస్ సమీపంలో గుర్తించిన దీన్ని అక్కడి సిబ్బంది వెంటనే పేల్చివేశారు. ఈ ఎయిర్ బేస్ సరిహద్దు అతి సమీపంలో ఉంటుంది. ఇప్పటికే దాడుల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలైన జమ్ముకశ్మీర్, పంజాబ్‌లలో హైఅలర్ట్ ప్రకటించగా గుజరాత్‌లోనూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాయుసేన హెచ్చరికలు జారీ చేసింది. అలాగే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించినా వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

### జైషే ఉగ్ర సంస్థ లక్ష్యంగా దాడి చేశాం

వరుసగా ఉగ్రదాడులకు పాల్పడుతోంది. భారత్‌లోని పలు ప్రాంతాల్లో ఆత్మాహుతి దాడులు చేపట్టేందుకు జైషే మహ్మద్ యత్నిస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. ఇందుకోసం ఫిదాయిన్ జిహాదీలకు శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిసింది. ఉగ్రవాదులకు గట్టిగా బదులిచ్చేందుకే మంగళవారం తెల్లవారుజామున నిఘా వర్గాల నేతృత్వంలో ఆపరేషన్ చేపట్టాం. జైషే మహ్మద్‌కు చెందిన అతిపెద్ద ఉగ్ర శిబిరమైన బాలకోట్‌లో దాడి చేశాం. ఈ ఆపరేషన్‌లో పెద్ద సంఖ్యలో జైషే ఉగ్రవాదులు, శిక్షకులు, సీనియర్ కమాండర్లు, జిహాదీలను మట్టుబెట్టాం. ఈ ఉగ్రశిబిరం జైషే అధినేత మసూద్ అజార్ బంధువైన మౌలానా యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ ఆధ్వర్యంలో నడుస్తోంది. దట్టమైన అడవుల్లో ఉన్న ఈ శిబిరంలో ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు అని గోఖలే తెలిపారు.

ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందని, అందుకోసం ఎలాంటి చర్యలైనా చేపట్టేందుకు సిద్ధమని గోఖలే అన్నారు. జైషే ఉగ్ర శిబిరాన్ని లక్ష్యంగా చేసకుని సైనికేతర దాడి చేపట్టినట్లు చెప్పారు. పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు నిర్దేశిత లక్ష్యాలపైనే దాడి చేసినట్లు వెల్లడించారు.

### భారతదేశం సురక్షితంగా ఉంది

కొండత బలం ఇచ్చారని అన్నారు. జాతి నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి పౌరుడికి వందనాలు అర్పిస్తున్నానని, ప్రధాన సేవకుడిగా దేశమే అన్నిటికన్నా మిన్న అనే రీతిలో పనిచేస్తున్నామని చెప్పారు. అమర సైనికుల కోసం యుద్ధ స్మారకం ప్రారంభమని, మాజీ సైనికులకు 'వన్ మ్యాన్ వన్ పెన్షన్' అమలు చేశామని గుర్తు చేశారు. కేంద్రం ప్రకటించిన 'కిసాన్ సమ్మాన్ పథకం' కింద ఇప్పటికే తొలి విడత నగదు రైతులకు జమ చేశామని చెప్పారు. రాజస్థాన్ ప్రభుత్వం రైతుల జాబితా పంపలేదన్నారు. రైతుల ప్రయోజనాలను అడ్డుకోరాదని, రాజకీయాలకు తావుండ రాదని సూచించారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం, సహాయం నిరంతర ప్రక్రియ అన్నారు. రాబోయే పదేళ్లలో రూ.7.5 లక్షల కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేస్తామని మోదీ చెప్పారు.

### మేమంతా మీవెంటే..

పోరాటానికి మద్దతు ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అన్ని పార్టీల నేతలు భారత వైమానిక దళాన్ని ప్రశంసించాయి అని కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకించేందుకు అందరూ ఏకమవ్వాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జైషే ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ చేపట్టిన మెరుపుదాడుల గురించి అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మైకేల్ పాంపియోతో పాటు పలు దేశాల నేతలకు వివరించినట్లు ఆమె ఈ సమావేశంలో వెల్లడించారు. అఖిలపక్ష భేటీకి కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అరుణ్ జైట్లీ, కాంగ్రెస్ తరఫున గులాం నబీ ఆజాద్, మల్లిఖార్జున ఖర్గే, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లాతో పాటు పలువురు నేతలు హాజరయ్యారు.

### భారత వైమానిక దళ సాహసానికి గర్వపడుతున్నాం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. ఉగ్రవాదులను తుదముట్టిస్తూ వీరోచితంగా దాడులు జరిపిన ఐఏఎఫ్ పైలట్లకు అభినందనలు తెలిపారు. సర్జికల్ స్ట్రైక్స్-2ను విజయవంతంగా నిర్వహించిన భారత వైమానిక దళాన్ని చూసి గర్వపడుతున్నట్టు ఆయన ట్విటర్‌లో పేర్కొన్నారు.

### ఫ్యాన్ ఆంధ్రాలో.. స్విచ్ తెలంగాణలో

స్పందించకుంటే ప్రతిపక్ష పార్టీల వాదనే ప్రజల్లోకి వెళ్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం తాజా రాజకీయాలపై మంత్రులతో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. జాతీయ స్థాయిలో ముందస్తుగానే కూటమి ఏర్పాటు చేస్తున్నామనే విషయాన్నిఈ భేటీలో సీఎం ప్రస్తావించారు. ఎన్నికల తర్వాత సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ముందస్తుగానే కూటమి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టంచేశారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి పొత్తు ఉండదనే విషయాన్ని మరోసారి చంద్రబాబు తేల్చి చెప్పారు.

జలవనరుల శాఖకు సీఎం అభినందనలు

జాతీయ జల అవార్డుల్లో రాష్ట్రానికి మూడో స్థానం దక్కడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖకు సీఎం అభినందనలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పురోగతిపై నిర్వహించిన సమీక్షలో అధికారులను చంద్రబాబు ప్రశంసించారు. ప్రాజెక్టు నిర్మాణం ఇప్పటి వరకు 66.36 శాతం పూర్తయిందని.. కాంక్రీట్ పనులు 65.30 శాతం పూర్తి చేశామని సీఎం తెలిపారు.

### గాంధీ శాంతి బహుమతుల ప్రదానం

అవార్డులు అందిస్తున్నారు.

మంగళవారం ఈ అవార్డులు అందుకున్న వారికి రామ్‌నాథ్ కోవింద్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... మహాత్మా గాంధీ విధానాలు, సూత్రాలను పాటిస్తూ మానవత్వాన్ని చాటుతున్న వ్యక్తులకు, సంస్థలకు ఈ బహుమతులు అందిస్తున్నాం. ఈ రోజు వీటిని అందుకున్న నాలుగు సంస్థలకు నేను అభినందనలు. మహాత్మా గాంధీ 125వ జన్మదినోత్సవం నాటి నుంచి ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నాం. ఈ ఏడాది ఆయన 150వ జన్మదినోత్సవాన్ని జరుపుకోనున్నాం. సత్యం, అహింసా మార్గాల ద్వారా గాంధీజీ ప్రపంచానికి మార్గదర్శకాలను అందించారు అని అన్నారు.

# భారత వైమానిక దళ పైలట్లకు సెల్యూట్

## ఉగ్ర శిబిరాలపై దాడిని ప్రశంసించిన రాహుల్‌గాంధీ

దిల్లీ: పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా నియంత్రణ రేఖ వెంబడి ఉగ్ర శిబిరాలపై భారత్ బాంబుల వర్షం కురిపించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు.

ఎంతో ధైర్యసాహసాలు కనబర్చి మెరుపుదాడులను చేపట్టిన వైమానిక దళ పైలట్లకు సెల్యూట్ అంటూ రాహుల్ ట్వీట్ చేశారు. దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా సహా పలువురు రాజకీయ నేతలు దాడిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రైల్వేజోన్ ఏర్పాటుపై పీయూష్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి: రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌కు ఏపీ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని లేఖలో ఆయన కోరారు. విభజన చట్టం ప్రకారం ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని.. వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రైల్వే జోన్ ఏర్పాటుకు నిపుణుల కమిటీ ఇప్పటికే నివేదిక సిద్ధం చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. వాల్తేర్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో కలిపి జోన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఇటీవల ఏపీ భాజపా నేతలు కూడా పీయూష్ గోయల్‌ను కలిసి రైల్వేజోన్‌పై ప్రకటన చేయాలని కోరారు.

విజయభాను

సంపాదకీయం

## మానవీయంగా వ్యవహరించాలి

అరుణాచల్‌ప్రదేశ్ ఒక్కసారిగా భగ్గుమన్నది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందని ఆరు తెగలకు శాశ్వత నివాస పత్రాలను ఇవ్వాలనే సూచనలను పరిశీలిస్తుండటంతో స్థానిక తెగల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. నుంచి మూడురోజుల పాటు విధ్వంసకాండ సాగింది. పోలీసుల కాల్పుల్లో ఇద్దరు ఆందోళన కారులు మరణించగా, పోలీసులతో పాటు పలువురు గాయ పడ్డారు. ఈ ఆందోళన మూలంగా, స్థానికేతర తెగలకు శాశ్వత నివాస పత్రాలు ఇచ్చే ఆలోచననే విరమించుకుంటున్నామని ముఖ్యమంత్రి పేమా ఖండు ప్రకటించారు. కేంద్రం కూడా ఇదేరీతిలో ప్రకటన చేసింది. రెండు జిల్లాల్లో ఉన్న దాదాపు ఆరు స్థానికేతర తెగల వారికి శాశ్వత నివాస పత్రాలను ఇస్తామని బీజేపీ నాయకులు గతంలో హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం కమిటీ వేసింది. ఈ కమిటీ తమ నివేదికలో స్థానికేతర తెగలకు శాశ్వత నివాస పత్రాలు ఇవ్వాలంటూ నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుండటంతో స్థానిక తెగలు ఆగ్రహించాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో అధికారం చేజిక్కించు కోవడం తప్ప అక్కడి ప్రజల మనోభావాలను పట్టించుకోవాలనే కనీస సంస్కారం బీజేపీ నాయకులకు లేకపోవడం వల్లనే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయి. 2014లో అరుణాచల ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 సీట్లలో కాంగ్రెస్ 42 గెలుచుకున్నది. కానీ ఆ తర్వాత అనేక విషాదకరమైన మలుపులు, ఫిరాయింపులతో బీజేపీ 48 మంది ఎమ్మెల్యేలను కూడగట్టుకొని అధికారం చేపట్టింది. దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన బీజేపీ స్థానిక తెగల అభీష్టానికి విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం పెద్ద తప్పిదం. ప్రాంతేతర తెగలకు ఏదైనా న్యాయం చేయదలుచు కున్నా, స్థానికుల ఆమోదంతో చేయడమే ప్రజాస్వామికం.

ఇటువంటి అప్రజాస్వామిక పోకడలను కీలకమైన సరిహద్దు రాష్ట్రంలోనే కాదు, ఎక్కడా అనుసరించకూడదు. కేంద్రంలో ఒకప్పుడున్న కాంగ్రెస్ పాలకులు కానీ, ఇప్పటి బీజేపీ పెద్దలు కానీ ఈశాన్య రాష్ట్రాల్లోని జాతుల మనోభావాలను, సమస్యలను పట్టించుకోవడం లేదు. తమ ప్రాంతంలో తమ మనుగడకు ముప్పు వాటిల్లడాన్ని ఏ జాతీ సహించలేదు. అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం తదితర రాష్ట్రాలు సందర్శకులు ఎక్కువ కాలం ఉండకుండా ఇన్నర్‌లైన్ పర్మిట్ సిస్టంను పెట్టుకోవడాన్ని కూడా ఇదే కోణంలో అర్థం చేసుకోవాలె. మణిపూర్ ప్రజలు కూడా సందర్శకుల ప్రయాణ పత్రాలను నియంత్రించే విధానం ఉండాలని భావిస్తున్నారు. మేఘాలయలోని ఖాసీ తెగ మహిళ ఖాసీయేతర వ్యక్తిని వివాహమాడితే ఖాసీ హోదాను కోల్పోతుందని ఖాసీ జిల్లా స్వయంపాలక మండలి నిబంధన పెట్టింది. గరో జిల్లా మండలి కూడా ఇతర తెగవారిని స్త్రీ పురుషుల్లో ఎవరు వివాహమాడినా గరో హోదా కోల్పోతారని నిబంధన విధించింది. ఈ నిబంధనలు చట్టపరంగా చెల్లుతాయా? ఆధునిక కాలంలో ఆమోదనీయమా అనే ప్రశ్నలు రావచ్చు. కానీ అక్కడి మహిళలను అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసే పోకడను అరికట్టడం, స్థానికేతరులు ఆక్రమణ ఉద్దేశంతో రావడం ఆయా తెగల్లో భయాందోళనలను సృష్టిస్తున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌లో తల్లిదండ్రు లు ఇరువురు తమ తెగలవారు అయితేనే స్థానిక తెగల హోదా ఇవ్వాలనే భావన బలపడుతున్నది. ఇతర తెగలవారితో వివాహాల కు తాము వ్యతిరేకం కాదని, కానీ వివాహాల పేర తమ మనుగడ కు ముప్పు వాటిల్లడాన్ని ఆమోదించలేమని వారంటున్నారు.

నాలుగేండ్ల కిందట ఈశాన్యంలోని వివిధ జాతులు సంస్థలు ఒకే వేదిక మీదికి వచ్చి తమ రక్షణ కోసం చర్చలు సాగించడం గమనించదగిన పరిణామం. ఈశాన్య ప్రాంతంలో స్థానిక తెగల అభివృద్ధి వ్యూహాలేవీ అమలుచేయడం లేదు. ఇతర ప్రాం తాల తాకిడికి, ఆధునికీకరణ పరిణామాలకు తట్టుకునే స్థాయికి అక్కడి తెగలు ఎదుగలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో స్థానికేతరులు దాదాపు 45 శాతానికి చేరుకున్నారని అంచనా. విస్తారంగా ఉన్న ప్రకృతి వనరులను ఉపయోగించు కోవడంపై ఆసక్తి చూపుతున్న ప్రభుత్వాలు, అక్కడి సామాజికాభివృద్ధిని పట్టించు కోవడం లేదు. లుక్ ఈస్ట్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ పేర ఈశాన్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నారు. ఈశాన్యం మీదుగా తూర్పు, ఆగ్నేయాసియా దేశాలకు రవాణా మార్గాలను ఏర్పాటుచేయడం, వ్యాపారాభివృద్ధి సాగించ డం కోసం పథకాలు అమలవుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక తెగలను విభజించి పాలించే విధానాలు కూడా అమలవుతు న్నాయన్న ఆరోపణలున్నాయి. దీనివల్ల స్థానిక సమాజాలు తమ మనుగడను కాపాడుకోలేక, తమ గొంతును వినిపించలేక పోతున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్ పట్లనే కాదు, మొత్తం ఈశాన్యం పట్ల కేంద్రం మానవీయంగా వ్యవహరించాలె. ఉద్రిక్తతలు రగులుతూ పోతే తర్వాత వాటిని చల్లార్చడం అంత సులభం కాదు.

# వైభవంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం

## స్వామిని దర్శించుకొన్న వైస్ ఎంపీపీ ఉమ్మడి కాసులమ్మ అప్పారావు



అచ్యుతాపురం :మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక శివారు కొండపాలెంలో ఆంజనేయస్వామి ఆరో వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు .మండల వైస్ ఎంపీపీ ఉమ్మడి కాసులమ్మ అప్పారావు ఆంజనేయస్వామిని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సంధర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటుచేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గనగళ్ల బాపయ్య ,మైలపల్లి మసేను ,చోడిపల్లి కాసులు గంగిరి దానయ్య ,ఉమ్మిడి జగన్ అదిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలనలో పారదర్శకత అదే జనసేన బాట

## సుందరపు విజయ్‌కుమార్



యలమంచిలి, యలమంచిలి మండలంలోని హరిపాలెం, సైకిళ్లపాలెం, గూండ్రుబిల్లి గ్రామల్లో జనసేన పార్టీ యలమంచిలి నియోజకవర్గ నేత సుందరపు విజయ్‌కుమార్ జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ లక్ష్యాలు, ఆశయాలు పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. చుట్టూ పారిశ్రామికంగా ఎంతో ఎదుగుతున్న యలమంచిలి నియోజకవర్గంలో ఇంకా ఎన్నో సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోనేదన్నారు. 30, 40, 50 సంవత్సరాల అనుభవం ఉంది అని చెప్పుకుంటున్న ప్రస్తుత ప్రధాన పార్టీలు నేతలు ఎవరికీ ప్రజల సమస్యల పట్టడం లేదు అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ మాత్రం ప్రజలకు ఆర్థిక, సామాజిక పరంగా అబివృద్ధికి బాటలు వేసే విధంగా పథకాలు రూపకల్పన చేస్తున్నారన్నారు. దశాబ్దాల కాలంగా పారిపాలిస్తున్న బూర్జువా పార్టీలు ప్రజాసంక్షేమాన్ని మరిచి అధికారాన్ని వారి గుప్పిట్లో పెట్టుకుని నియంతృత్వ పాలన చేశారని, దీనినుండి బయట పడడం ప్రజల చేతుల్లోనే ఉంది అన్నారు. రానున్న ఎన్నికల్లో అదికారం, పదవి లక్ష్యంగా అధికార, ప్రతిపక్ష పార్టీలు విలువలను తుంగలో తొక్కి కుబేరులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తున్నాయి అన్నారు. విలాసవంతమైన జీవితాన్ని, కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకొని పదవి, అధికార వ్యామోహం లేకుండా ప్రజలకు పాతికేళ్ల ఉజ్వల భవిష్యత్ ఇవ్వడమే లక్ష్యంగా పవణ్ కళ్యాణ్ అరటపడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పారదర్శకంగా ఇప్పటివరకు ఏ పార్టీ అవలబించని గొప్ప పారదర్శక విధనంలో అభ్యర్ధులు ఎంపికను చేస్తోందన్నారు. జనసేనకు అధికారం, పదవులు అవసరం లేదని ప్రజలు వారి హక్కులను కాపాడుకోవాలి అనుకుంటే జనసేనను, జనసేనాని అఖండ మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి. నాయుడు, కె. తారకేశ్వరరావు, బాబి, స్వామినాయుడు, గణేష్, భాస్కర్‌తో పాటు విజయకుమార్ వెంట జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని చంద్రబాబుకు కోరిన సురేంద్ర



అనకాపల్లి : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో స్దానిక సంస్దల కోటా నుండి తనకు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని, తెలుగుదేశంపార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఆయన అమరావతిలో చంద్రబాబునాయుడ్ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. 26 సంవత్సరాలుగా తెలుగుదేశంపార్టీ కోసం పనిచేస్తున్నానని, అనకాపల్లి నియోజవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేసానన్నారు. 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించినప్పటికి పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్దుల విజయం కోసం పనిచేసానన్నారు. తెలుగుదేశంపార్టీలోనే కాకుంఢా, అనేక సంస్దల్లో కీలకంగా ఉంటున్నాని పార్టీ శ్రేయస్సే ధ్యేయంగా పూర్తి స్దాయిలో నిరంతరం రాజకీయాల్లో ఉంటున్నానని తన అభ్యర్దిత్వాన్ని పరిశీలించాలని చంద్రబాబు నాయుడ్ని కోరారు. ఇందుకు సంబందించిన లేఖను పత్రికలకు విడుదల చేసారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కళా వెంకటరావు, జాతీయ ప్రదాన కార్యదర్సి నారా లోకేష్, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావు, చింతకాయల అయన్నపాత్రులకు కూడా, వినతిపత్రం అందజేసినట్లు ఈసందర్బంగా సురేంద్ర తెలియజేశారు.

## సమయం

# 'జీవన ప్రయాణం'

కలసి మెలసి మెలుగుదాం  
చేయి చేయి కలుపుదాం  
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.  
అన్ని వున్న భారతావనిలో...  
పుణ్యమైన పుడమిన పుట్టినాం;  
శ్రమ జీవన సాధనలో...  
కలిమి గలిగి యెదుగుదాం.  
కరువు పెరిగి బుఙ్ఞన  
బరువు బుట్ట యెలాన?  
ధరలు అదుపు చేయాలోయ్  
పాలన అని పించాలోయ్  
మాటలతో కోటలు కావు  
గాంధీబాబు చెప్పిందినవోయ్;  
పల్లె, పేట పాటులతో...  
నిండివున్న నవ్వులతో...  
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన  
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : పుష్య; తిథి : అష్టమి ఉ.10.02; జ్యేష్ఠ రా.తె.4.58; ఉ.వ.9.31ల 11.13.

బుధవారం 27-02 -2019

a **మేషం** : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవ హారాల్లో ఆచితూచి వ్యవహరించండి. b **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి.c **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. d **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. e **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం.f **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధనవష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది.g **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.h **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మానసిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసుకుంటాయి. i**ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది.j **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు.

# సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులు ధర్నా

నర్సీపట్నం : రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ గ్రామీణ కష్ట జీవులకు రెండు ఎకరాల సాగు భూమి, 8 సెంట్లు ఇళ్ల స్థలం, పక్కా గృహ నిర్మాణం కల్పించాలన్నారు.

ఉపాధి హామీ పథ కంలో 200 పనిదినాలు, రోజు కూలీ రూ.500లు ఇవ్వాలన్నారు. 50 ఏళ్లు దాటిన వృద్దులకు, వివిధ చేతివృత్తిదారులకు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ.5వేలు సామాజిక పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు వయస్సుతో సంబంధం లేకుండా నెలకు రూ.6వేలు సామాజిక పెన్షన్లు ఇవ్వాలన్నారు. రక్షిత తాగునీటితో సహా మురుగునీరు పారుదల, రోడ్లు, లైట్లు, 150 యూనిట్ల వరకు తెల్లరేషన్ కార్డుల వారికి ఉచిత విద్యుత్, వైద్యం, విద్య సౌకర్యాలు కల్పించాలని, గిరిజనులు, దళితులు తదితర వెనుకబడిన వర్గాల వారికి రక్షణ కల్పించాలన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని చెప్పారు.

భూసేక రణలో పేదలకు ఆన్‌లైన్ చేసిన భూములు సేకరించాల్సి వస్తే భూమికి, భూమి ఇవ్వాలని, నిర్వాసి తులకు అన్ని సౌకర్యాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.తాతబ్బాయి, అప్పలనాయుడు, కిల్లాడ అప్పలనాయుడు,రైతులు పాల్గొన్నారు.

# పోడు భూముల సాగుదారులందరికి అండగా సిపిఐ పార్టీ

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి

కోటవురట్ల : కోటవురట్ల మండలంలోని టి.జగ్గంపేట, కైలాసపట్నం, కె.వెంకటాపురం గ్రామాలకు చెందిన పోడు భూముల సాగుదారులందరికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.నత్యనారాయణమూర్తి భరోసా ఇచ్చారు. పోడు భూముల సాగుదారులందరు టి.జగ్గంపేట గ్రామంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పోడు భూమిపై ఆధారపడి జీవిస్తున్న రైతులను అటవీశాఖ అధికారుల బెదిరించడం తగదన్నారు. ఫారెస్ట్ అధికారులు ఇచ్చిన నోటీసులకు ఎవ్వరూ భయపడవద్దన్నారు. సిపిఐ అండగా ఉండి పోరాటాలు చేస్తుందని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన ఒక్కరు ఇద్దరు వ్యక్తులు చేస్తున్న పలికిమాలిన మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అందరూ ఐక్యతగా ఉంటే దేనినైనా ఎదురించి సాధించుకోగలమని, దానికి అందరు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. అటవీశాఖ అధికారుల పోడు భూములను వేలంపాట వేస్తే అడ్డుకొని పేదలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివలంక కొండలరావు, కసిరెడ్డి సత్యనారాయణ, మండల సిపిఐ కార్యదర్శి నాగేశ్వరరావు, వీర్రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గ్రామాల పోడు భూమి సాగుదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు మహానాయకుడు చిత్రంలో చూపించారు

## అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్



ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ఎన్టీఆర్ జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లు మహానాయకుడు చిత్రంలో చూపించారని అయ్యన్న యువ సేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. ఎన్టీఆర్ జీవిత చరిత్ర ఆధారంగా బాలకృష్ణ నటించి రూపొందించిన మహానాయకుడు సినిమాను నర్సీపట్నం సీబీన్ ఆర్మీ, టీడీపీ నర్సీపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) ఆధ్వర్యంలో నర్సీపట్నం బంగార్రాజు థియేటర్‌లో సుమారు 200మంది టీడీపీ శ్రేణులకు, యువత, మహిళలకు ఉచితంగా చూపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విజయ్ ఎన్టీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు ఈ చిత్రంలో చూపించారన్నారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్త ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని కొన్ని విషయాలు చాలా మంది యువకులకు తెలియదన్నారు. వాళ్లందరికి సినిమాలో ప్రతీది పూసగుచ్చినట్లు చూపించారన్నారు. ఒక నాయకుడు ఏవిధంగా నిలబడాలో, ఇబ్బందులు తలెత్తితే ఎలా ఎదుర్కొవాలో వంటి విషయాలను ఎంతో గొప్పగా చూపించారన్నారు. కావున ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ చూడాల్సిన అవసరం ఉందన్నారు. సిబిఎన్ ఆర్మీ ఆధ్వర్యంలో 200మందికి ఉచితంగా టిక్కెట్లు ఇచ్చి సినిమాను చూపించడం మంచి విషయమన్నారు. ఈ సందర్భంగా సిబిఎన్ ఆర్మీ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లను విజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## బాలికలకు అవగాహన

ఎస్.రాయవరం : విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ కన్వీనర్ రాములమ్మ తెలిపారు. దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలని, వాటికి బానిసలు కారాదన్నారు. సెల్ వాడకంలో జాగ్రత్త అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.

## ఎన్నికల కోడ్ తప్పనిసరిగా అమలు చేయాలి

### తహశీల్దార్ రవిజోసఫ్

ఎస్.రాయవరం : శాసనమండలి ఎన్నికల కోడ్ తప్పనిసరిగా అమలు చేయాలని తహశీల్దార్ రవిజోసఫ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్ అమలుపై మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం కోడ్ అమలు చేయాలని అలాగే కోడ్ నిబంధనలు ప్రకారం రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు తొలగించాలని అన్నారు. అధికారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విజయ్‌థామస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి భవనం కట్టేదెప్పుడో..



అరకులోయ : అరకులోయ మండలం మాదల పంచాయతీ బోర్రిగుడ గ్రామంలో అంగన్ వాడి భవనం మంజూరై సుమారు 3 సం. గడుస్తున్న సంబందిత అధికారులు పట్టించుకోపోవడంతో గ్రామంలో అంగన్ వాడి చిన్నారుల ఆట పాట పూరి గుడిసెలోనె కొనసాగుతుందని చిన్నారుల తల్లి దండ్రులు ఆవేదన పడుతున్నారు.అంగన్ వాడి భవనం నిమిత్తం సుమారు 10 లక్షల రూపాయలు మంజురైందని అధికారుల పర్యవేక్షణలోపం గుత్తేదారుల నిర్లక్ష్యం వలన అంగన్ వాడి భవనం నిర్మాణం జరగ్గకుండా పునాదికి పరిమితం అయ్యిందని గిరిజన సంఘం నాయకులు కిండంగి.రామరావు తో పాటు కె.శివ సింహాద్రి పి.మోహన్ రావు లైబన్ గోవర్దన్ రత్నకుమార్ డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## నేడు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం

విశాఖపట్నం : నేడు సాయంత్రం 3 గంటల కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు పర్యాటక శాఖ పున్నమి గోష్టి నందు సమావేశం కలదు. ముఖ్య అథిధిగా సిఐటియు నాయకులు ఎ.పి కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ చైర్మన్ ఏ.వి నాగేశ్వర్ రావు హాజరవుతున్నారు కావున విశాఖ ఏజెన్సీ ప్రతి శాఖలో పనిచేస్తూన్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధిగా హాజరు కావలని సి.ఐ.టి.యు కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పత్రిక వారికీ తెలిపారు.

## నాతవరం ఎంపిడిఒగా ఎం.రోజారాణి బాధ్యతలు స్వీకరణ

నాతవరం : నాతవరం ఎంపిడిఒగా ఎం.రోజారాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో పని చేసిన యాద గిరీశ్వరరావు బదిలీ అయ్యారు. ఆ తర్వాత చింతపల్లి ఈవోపిఆర్‌డి చంద్రశేఖరరావును ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా నియమించారు. అయితే నూతనంగా శ్రీకాకుళం నుంచి బదిలీపై నాతవరం ఎంపిడిఒగా రోజారాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రోజారాణి మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో ఉంటానన్నారు. గ్రామాల్లో పారిశుద్యం మెరుగునకు కృషి చేస్తానన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పర్యవేక్షకులు బొంతు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE IV ADDL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**O.S.842/2018**

**Between :**

**B.M.Naidu ...Plaintiff**

**And:**

**L.Parvathi & another ...Defendants**

**SUMMONS**

**To**

**D1) Smt.Lokavarapu Parvathi W/o.late Verri Naidu, Hindu, aged about 55yrs, House wife, Resident of D.No. 37-6-78/2, Manchukonda Thota, Visakhapatnam - 07.**

**D2) Sri Lokavarapu G.S.Y.K.Prasad, S/o.late Verri Naidu, Hindu, Aged about 35 yrs, Private employee; Resident of D.No.37-6-78/2, Manchukonda Thota, Visakhapatnam-7.**

Please take notice that the above named plaintiff has instituted the above case against you and the same stands posted to **26-03-2019** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**B.V.Satyanarayana**
**Advocate**
**Visakhapatnam**
**Cell : 9866045759**

## హదూద్ తుఫాన్ నష్టానికి పరిహారం చెల్లించాలి

### కలెక్టర్‌కి విజ్ఞప్తి



అనకాపల్లి : 2014 అక్టోబర్ 12న వచ్చిన హదూద్ తుఫాన్ మూలంగా నష్టపోయిన మాకు వెంటనే పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్‌కు నరేంద్ర ఆర్గానిక్ & బయోఫెర్టిలైజర్స్ అధినేత కెసి జోగేంద్ర కుమార్ మరియు నరేంద్ర కుమార్‌లు విజ్ఞప్తి చేసారు. స్థానిక కొప్పాక గ్రామంలో ఉన్న, సంస్థ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు, రిజర్వ్ బ్యాంకు, డిఆర్టీ కోర్టులు ఉత్తర్వులు ఉన్నా పర్సంటేజీలకు కక్కుర్తి పడి, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (గాజువాక బ్రాంచ్) మమ్మల్ని చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇవ్వాలసిన బీమా సొమ్ము ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. 2014 జూలై నెలలో 85 లక్షలు రుణం మంజూరు చేసి, కేవలం 36 లక్షలే 9 నెలలో దపదపాలుగా ఇచ్చిందన్నారు. ఈలోగా తుఫాన్ రావడంతో మిగిలిన బ్యాలెన్స్ రిలీజ్ చేయకుండా ఇబ్బందులకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేసారు. వచ్చిన తుఫాన్ మూలంగా సంస్థ 70 లక్షల రూపాయలు నష్టపోయిం దన్నారు. మా నుండి స్టాక్ ఇన్సూరెన్స్ నిమిత్తం 20 లక్షలకు అవసరమైన 3.764 రూపాయలు భీమా సొమ్ము వసూలు చేసి కూడా, ఒక్క పైసా కూడా ఇన్సూరెన్స్ ఇవ్వకుండా, మోసగిస్తూ వస్తుందన్నారు. సిజిటిఎంఎ స్కీం కింద 16,854 రూపాయలు బ్యాంకు వసూలు చేసి, అవీ కూడా ఇవ్వకపోవడంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు. బ్యాంకు ఇవ్వాల్సిన నిధులలోనుండి ఇవ్వకుండా ఇన్సూరెన్స్‌కి అవకాశం లేకుండా, అన్ని విధాల నష్టాలకు గురిచేస్తున్న దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకుని ఓరియంటల్ బ్యాంకు యాజమాన్యంపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. వేప పిండి, సేంద్రీయ ఎరువులు, వర్మికంపోస్టు వంటివి తయారు చేసే ఉత్తరాంధ్రాలో ఉన్న ఏకైక కంపెనీ తమదేనన్నారు. అటువంటి ఈసంస్థను ఆదుకోవాలని కోరారు. బ్యాంకు సహకారం లేకపోయినా ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం చేయకపోయినా బయటనుండి అధిక వడ్డీలు అప్పులు తెచ్చి సేంద్రీయ ఎరువులు సరఫరా చేస్తున్నామని సిరి కల్చర్ వంటి డిపార్ట్‌మెంట్‌లతో పాటు ఐటిడిఎ సుగర్ ఫ్యాక్టరీలకు వీటిని చౌకగా అందిస్తున్నామని చెప్పారు. ఇటువంటి సంస్థను ఆదుకుని సేంద్రియ ఎరువుల కర్మాగారాలను ప్రోత్సహించాలని దీనివలన వ్యవసాయం ఊపందుకుంటుందని రసాయనక ఎరువులు వాడకం తగ్గుతుందని వీటిని దృష్టిలో పెట్టుకుని జిల్లాకలెక్టర్ న్యాయం చేయాలని కోరారు.

## అనాథ, నిరుపేదలైన 130 మందికి ఆహార పొట్లాల పంపిణి



సబ్బవరం : మథర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథ, నిరుపేదలైన వారికి ఆహార పొట్లాల పంపిణి చేసారు. మండల కేంద్రంలో స్టేట్‌బ్యాంక్ దరి మంగళవారం మథర్ ఛారిటబుల్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ మేనేజర్ పి. మల్లేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చేతులు మీదుగా ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆకలితో ఉన్న నిరుపేదలకు ఆహారం అందించడం మంచి కార్యక్రమం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి అందరూ ముందుకు రావాలని కోరారు. మథర్ ఛారిటబుల్ అధ్యక్షులు పేదలకు చేయూత నందించేందుకు అభినందించారు. ట్రస్ట్ అధ్యక్షులు వి.సత్యగంగరాజు మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు సబ్బవరం నుండి ఎన్ఏడి వరకు నిరుపేదలకు ఆహార పొట్లాలు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా పేదలకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి తగిన వైద్యం చేయించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేసున్నామన్నారు.ప్రతీ సంవత్సరం చలి కాలంలో నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లు కూడా పంపిణి చేస్తున్నామన్నారు. త్వరలో అనాధ ఆశ్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అనాధ ఆశ్రమానికి దాతలు చేయూత నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, మంగపతి, చైతన్య, దేవి, రత్నం, శివ మొదలైన వారు పాల్గొన్నారు.

## కళింగుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తాను

### సనపల సీతారామాంజనేయులు



సీతారామాంజనేయులను సత్కరిస్తున్న సభ్యులు

మాధవధార : కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సనపల సీతారామాంజనేయులను మాధవధార కళింగ యూ త్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సనపల సీతారా మాంజనేయులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సనపల సీతారామ రాంజనేయులు మాట్లాడుతూ కళింగుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశరు. మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శి నంబాళ్ళ ఈశ్వరరావు, సనపల శ్రీకాంత్ మాట్లాడుతూ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా సనపల సీతారామాం జనేయులను నియమించడం త మ సంస్థ సభ్యులకు, మాధవధార గ్రామ ప్రజలకు ఎంతో అనదంగా ఉందని అన్నారు. 39వ వార్డు కార్పొ కార్పొరేటర్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి మాధవధార అభివృద్ధికి ఎంతో కృషి చేస్తారని అన్నారు . కళింగుల సంక్షేమానికి తమ వంతు సహయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి గొల్లపల్లి లక్ష్మణరావు, సహయ కోశాధికారి సనపల భాను ప్రకాశ్, సభ్యులు అన్నెపు రవికు మార్, సనపల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుందరకాండ పారాయణం



విశాఖపట్నం : అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో మహారాణిపేట, కలెక్టర్ ఆఫీస్ దరి నగర శాఖ కార్యాలయంలో విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ వచ్చే తెలుగు సంవత్సరాది వికారినామ సంవత్సరంలో లోకకళ్యాణ కృతువుగా నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు జయప్రదంగా జరగాలని కోరుతూ ప్రోగ్రాం కన్వీనర్ ఎ.అన్నపూర్ణ సారథ్యంలో సామూహికంగా సుందరకాండ పారాయణ మహిళలచే నిర్వహించినాము. ముందుగా శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ సమేత పట్టాభిషేక మూర్తులకు శ్రీ వైకానస ఆగమ సాంప్ర దాయంలో ప్రత్యేక పూజలు ఆంజనేయస్వామి వారికి ఆరాధన నిర్వహించడమైనది. శ్రీమాన్ అద్దేపల్లి సూర్యనారాయణ మూర్తి వేదమంత్రాలతో పట్టాభిషేక మూర్తులను అర్చించారు. తదుపరి సామూహికంగా సుందరకాండ పారాయణం నిర్వహించిన అనంతరం దూప, దీప, నైవేద్యం, మంత్ర పుష్పములు సమర్పించడమైనది. విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదములు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్.మూర్తి, ప్రోగ్రాం కన్వీనర్ ఎ.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జెడ్పీటీసీ



చోడవరం : మండలంలోని గజపతినగరం జంక్షన్‌లో మంగళవారం స్థానిక జెడ్పీటిసి సభ్యుడు కనిశెట్టి మత్యారాజు చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటిరోజున మజ్జిగ పంపిణీతో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి సభ్యుడు మత్యురాజు మాట్లాడుతూ వేసవి తాపాన్ని తట్టుకునేందుకు, బాటసారులను ఆదుకునేందుకు వేసవిలో ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఉత్సాహవంతులు, ఉదార స్వభావులు ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాజు, భాషా తదితరులు పాల్గొన్నారు.

## సాలికమల్లవరంలో ఘనంగా గంగాదేవి పండుగ

గొలుగొండ : మండలంలోని సాలికమల్లవరంలో మంగళవారం ఘనంగా గంగాదేవి పండుగ గ్రామ పెద్దలు పెదిరెడ్ల మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొల్లాన కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా భారీ విద్యుత్ దీపాలంకరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి కోలాటలు, చిడతల భజన బృందాలు హాజరై ప్రదర్శన చేశారు.

## మోడీని విశాఖకు రానివ్వం



విశాఖపట్నం : ఏపీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పి ఎన్నికల తర్వాత రాష్ట్రానికి మొండి చేయి చూసిన ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హక్కుల కోసం తాను సొంత పార్టీపైనే పోరాటం చేశానని చెప్పారు. పార్టీ నుంచి తనను బహిష్కరణ కూడా చేశారని అన్నారు. మా పోరాటాల వల్లే హామీల చట్టం వచ్చిందని తెలిపారు. ప్రధాని మోడీ విశాఖలో అడుగు పెట్టడానికి అనర్హుడని అన్నారు. మా నిరసన ప్రదర్శనలు కొనసాగుతాయని అన్నారు.

## నృసింహయాగం నిర్వహణ పనులపై సిబ్బందితో ఈఓ సమీక్ష

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహ స్వామివారి కృష్ణాపురం గోశాలలో 11 నుండి 20 వరకు సింహాచలం దేవస్థానం నిర్వహించనున్న నృసింహయాగానికి సంబందించిన నిర్వహణ ప్రగతి పనులపై దేవస్థాన ఈ ఓ కె .రామచంద్రమోహన్ దేవస్థాన వివిధశాఖల అధికారులు మరియు వైదికులు మరియు ఇతర సిబ్బందితో సింహగిరిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇప్పటిదాకా సిద్దమైన ఏర్పాట్లను పనులప్రగతిని అడిగితెలుసుకొని పలుసలహాలు సూచనలు చేశారు.

నారసింహయాగం ముందురోజు 10వ తేదీన సాయంత్రం 5గం లకు కొండద్రిగువ తొలిపావంచ వద్దనుండి స్వామివారి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించనున్నారని ఈ యాత్రలో వైదికులు అర్చకుల వేదపండితులు నాదస్వరబృందం వేదవిద్యార్థులు ఇతర అధికారులు దేవస్థానా సిబ్బంధి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఈఓ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపవర్మెంటు డీసీ నరసింహ మూర్తి ,శ్రీకాకుళం అరసవల్లి దేవస్థానం ఈ ఓ జె .పుష్పానందం సింహాచలదేవస్థానం అధికారులు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎస్పీ విశాల్ గున్నికి పోలీసు ఉన్నతాధికారులు అభినందనలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక ఒన్ రెస్టారెంట్ వద్ద ఇటీవల తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులపై ప్రభావిత ప్రాంతాల లో కమ్యూనిటీ పోలీసింగ్‌ను కట్టుదిట్టంగా అమలు చేసినందుకు ఢిల్లీ కేంద్రంగా ఉన్న స్కాచ్ గ్రూప్ ఇటీవల శాఖల వారీగా బేరీజు వేసి అవార్డులు ప్రకటించింది.

ఇందులో భాగంగా తూ.గో.జిల్లా ఎస్పీ విశాల్ గున్ని ఢిల్లీలో అవార్డు తీసుకొని తూ.గో.జిల్లా ఎస్పీ ఆఫీసుకు తిరుగు ప్రయాణములో భాగంగా మార్గ మధ్యలో అన్నవరం ఒన్ రెస్టారెంట్ వద్ద ప్రత్తిపాడు సిఐ. మారుతిరావు.ఎస్సై బాలాజీ మరియు అన్నవరం ఎస్సై మురళీమోహన్ ట్రైనింగ్ ఎస్సై సునీతలు ఎస్పీ విశాల్ గున్నికి పుష్పగుచ్ఛంతో ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులు నుండి దరఖాస్తు స్వీకరించు తేదీలో మార్పు

విశాఖపట్నం: గౌరవనీయ హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారు. రూ. 10000 మరియు అంతకన్నా తక్కువ మొత్తం డిపాజిట్ చేసిన అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులు నుండి దరఖాస్తు స్వీకరించు తేదీలోతో ఇదివరకు పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగింది. కాని కొన్ని అనివార్య కారణం వలన ముందు ప్రకటించిన మండలాలవారీగా ఉన్నతేదీలను రద్దుచేసి కొత్త తేదీలను ప్రకటించడం జరిగింది. తేది. 26-2-19న మండలం ఆనందపురం, కె.కోటపాడు, 27వ తేదీన అచ్చుతాపురం, బుచ్చియ్యపేట, 28వ తేదీన గూడెం కొత్తవీది, పాడేరు, మార్చి 1వ తేదీన నాతవరం, ఎస్.రాయవరంలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడునని తెలియజేయబడినది మిగతా మండలాల డిపాజిటర్లకు తేదీలను తరువాత తెలియజేయడం జరుగుతుందని అంతవరకూ మిగతా మండలాలకు సంబంధిరిజ డిపాజటర్లు ఈ సంస్థను ఆశ్రయించవద్దని తెలియపరచడమైనది.

## గంటా క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం



భీమునిపట్నం: భీమిలి గంటా క్యాంపు కార్యలయంలో మంగళవారం భీమిలి, ఆనంద పురం, పద్మనాభం మండల నాయకులతో సమీక్ష సమావేశం నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల. విజయబాబు నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి వర్యులు గంటా శ్రీనివాస రావు రానున్న ఎన్నికల నేపద్యంలో మూడు మండలాల నాయుకులతో సమావేశం మయ్యారు రూట్ ప్లాన్ ప్రకారం ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని, ముందుగా భీమిలి మండలం అన్నవరం నుండే ఎన్నికల ప్రచారం గంటా ప్రారంభించనున్నట్టు తెలియజేసారు. అనంతరం విలేఖర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన సమావేశంలో వై.సి.పి. సమన్వయకర్త అవంతి అభివృద్ధిపై చేసిన వాక్యలపై ఆయన మాట్లాడుతూ మేము అభి వృద్ధి మూడువేల కోట్లతో చేసాము మీరు ఎ డిబేట్‌కైనా రండి మేము అక్షరాల అంకేలతో చూపిస్తామని అన్నారు. మీరు ఎం ఎల్ ఎ గా చేసిన ఐదు సంవత్సరాల ఏమి చేశారో చెప్పండి మేము కూడా చూపిస్తామని అన్నారు. అలాగే మంత్రివర్యులు బూకబ్జాలు చేసారని చెప్పారు ఎక్కడ చేసారో నిరూపించాలని, మీరు ఓడిపోతారని బయంతో ఇలా అంటున్నారని, మేము రానున్న ఎన్నికలలో బారీ మెజారిటీతో గెలుస్తామని, మేము చేసిన అబివృద్ధి సంక్షేమ పదకాలే మమల్ని కాపాడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి. ఎ.యన్.రాజు భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎ.యన్. రాజు భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, జడ్పీటీసీ అప్పారావు దామోదర రావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు లీలావతి నాయకులు గొలగాని నరేంద్ర కుమార్, రవ్వ వెంకటరావు ,చురకల రమణ మాజీ సర్పంచ్లు, యం.పి.టి.సి.లు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు యాజమాన్యంకు కృతజ్ఞతలు

పెదగంట్యాడ : స్టీల్‌ప్లాంట్ జూనియర్ ట్రైనీ పోస్టులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయటంతో ఉక్కు యాజమాన్యంకు యునైటెడ్ స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ బాలభాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు. తమ యూనియన్ ఇచ్చిన విజ్ఞప్తి మేరకు ఎస్సీ, ఎస్టీలకు రిక్యూట్ చేయటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## విభజన హామీలు నెరవేర్చిన తరువాత ప్రధాన మంత్రి పర్యటించాలి



గాజువాక : విభజన హామీలు నెరవేర్చిన తరువాతనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖలో పర్యటించాలని టీడీపీ నగర అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చటానికి వస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం సహకరించటం లేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు, రైల్వేజోన్ ఇచ్చి విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంధం శ్రీను, పులి వెంకటరమనారెడ్డి, సింగూరు అనంత్, గోమాడ వాసు, గంటాబ్బాయి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## చినరాజప్ప దంపతులకు ఆత్మీయ సత్కారం

పెద్దాపురం: స్థానిక మట్టేవారి ఆర్యవైశ్య కల్యాణమండపంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప శ్రీమతి అనురాధ దంపతులను ప్రముఖ వ్యాపార వేత్తలు మట్టె ఆదినారాయణ కుమారులు మట్టే శ్రీనివాస్, మట్టే ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సేవాసంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పండితుడు చంద్రాబట్ల చింతామణి గణపతి శాస్త్రి జ్యోతి ప్రజ్వలన చేసి సన్మాన కార్యక్రమం ప్రారంభించారు. మట్టే శ్రీనివాసు మాట్లాడుతూ పెద్దాపురానికి ఒక కార్పొరేషన్ స్థాయికి పెంచారని దానికి కృతజ్ఞతగా పెద్దాపురం పట్టణ ప్రజలు ఆర్యవైశ్యలు చినరాజప్ప దంపతులకు సత్కారం చేయడం జరిగిందని తెలిపారు.

సన్మాన గ్రహీత చినరాజప్ప మాట్లాడుతూ నా రాజకీయ ప్రమాణానికి నా భార్య, అనురాధ ప్రోత్సాహం, సహాయం నన్ను ఈ స్థాయికి తెచ్చాయని అన్నారు. ప్రాంతాలకు అతీతంగా ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం సేవచేసి ప్రజల సంక్షేమం కోరానని మంత్రి అన్నారు. రానున్న కాలానికి నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజాసూరిబాబురాజు, మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి నల్లజర్ల హరతి, కొత్త రమణరావు, తమ్మన శ్రీనివాస్, కొత్త వీరన్న, తాళ్ళూరి గంగాభవానీ, కంచర్ల మాణిక్యాలరావు, గ్రాంధి బాబ్జీ, తమ్మన కృష్ణ, బొండాడ పెరుమాళ్ళ, విజ్జపు రాజశేఖర్, నిమ్మకాయల రంగనాద్, శివరామ సుబ్రమణ్యం, అధిక సంఖ్యలో మహిళులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

## నాగేశ్వర శాస్త్రి మృతి సాహిత్యానికి తీరని లోటు

యానాం: సాహిత్యామే శ్వాసగా జీవించిన ద్వదశి నాగేశ్వర శాస్త్రి ఆకాలమృతి సాహిత్యానికి తీరని లోటని సాహిత్య సమఖ్య అధ్యక్షుడు దాట్ల దేవదానంరాజు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తెలుగు సాహిత్య చరిత్ర వల్ల అనేకమంది ఐఎఎస్, గ్రూప్‌లలో ఎంపికయ్యారన్నారు. గతంలో యానాం ఎస్‌పిగా పనిచేసిన డి. వంశీధర రెడ్డి ద్వదశి శాస్త్రి శిష్యుడన్నారు. యానాంలో జరిగిన అనేక సాహిత్య కార్యక్రమాలకు హాజరయ్యి ప్రసంగించారు. మల్లాడి క్రిష్ణారావుచే సన్మానం పొందారని 75 గ్రంథాలు రచించారని తెలిపారు. ఆయన 12 గంటలపాటు ఏకదాటిగా ప్రసంగించి అంతర్జాతీయ రికార్డునెలకొల్పారన్నారు. ఆయన మృతికి డాక్టర్ శిఖామణి, మధునాపంతుల సత్యనారాయణమూర్తి, బడుగు బాస్కరరెడ్డి, ముమ్మడి నాగప్రసాద్, సంతాపం ప్రకటించారు.

## పుదుచ్చేరి ఎన్నికల అధికారిని బదిలీచేయాలి

యానాం: పుదుచ్చేరి ఎన్నికల అధికారిగా మూడేళ్ళనుండి వ్యవహరిస్తున్న డాక్టర్ వి. కందవేలును బదిలీ చేయాలని సిపిఎం కార్యదర్శి ఆర్. రాజంగం, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేశారు. పుదుచ్చేరి స్థానికుడైన డాక్టర్ కందవేలు ఆర్థిక శాఖ కార్యదర్శిగా దీర్ఘకాలం నుండి పదవులో ఉన్నారని ఎన్నికల సమయంలో మూడేళ్ళకు పైగా పనిచేసిన స్థానిక అధికారులను బదిలీచేయాలని ఎన్నికల కమీషన్ ఆదేసించినా ఈ నిబంధనను కందవేలుకు వర్తింపచేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విని కుమార్‌కు అందచేశారు.

## బాధితకుటుంబాలకు పరామర్శ

తాళ్లరేవు: పెదబోడ్డు వెంకటయ్యపాలెంలో జనసైనికుడు మల్లాడి సత్తిబాబు తల్లి పద్మావతి అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని జనసేనపార్టీ అభ్యర్థి పితాన బాలక్రిష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. మృతిరాలు బౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి. రెండె నిముషాలు మౌనం పాటించారు. దహన సంస్కారాల నిమితం కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే గ్రామంలో ఇటివల మృతిచెందిన చినపోతు నూకరాజు కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి బైరవమూర్తి, గుడాల నాని, అత్తిలి బాబూరావు, ఎ. మహలక్ష్మీ, వై అప్పలరాజు, టి. త్రిమూర్తులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత సస్పెన్షన్

యానాం : పుదుచ్చేరిలోని ఒర్లియమ్ పేట నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు ఎస్. గణేష్‌ను ఆపార్టీ రాష అధ్యక్షుడు స్వామినాధన్ సస్పెండ్ చేశారు. బిజెపి మిత్రపక్షమైన ఎన్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. రంగసామి పార్టీని విస్మరించి ఏకపక్షంగా అన్నాడింకె నిర్వహించిన చర్చలలో పాల్గొన్నారని గణేష్ చేసిన ఆరోపణలపై అతని క్రమశిక్షణలో భాగంగా సస్పెండ్ చేశారు. 2014లో ఈ మూడు పార్టీలు కూటమిగా పోటీచేయగా ఎన్ఆర్ కాంగ్రెస్ మిత్ర ధర్మాన్ని విస్మరించిందని గణేష్ ఆరోపణలు చేశారు. బిజెపికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని మాత్రమే తాను పేర్కొన్నానని తనపై జరిగిన సస్పెన్షన్‌కు స్పందిస్తు ఆయన ప్రకటన జారీచేశారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుధాకర్

భీమునిపట్నం: స్థానిక ఇండోర్ స్టేడియంలో భీమిలి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షునిగా అడ్వకేట్ కె.ఎస్.ఎం సుధాకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ఎన్.రమణ, సెక్రటరీ ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీ వై.వి రమణ, ట్రెజరర్‌గా చంటి, జాయింట్ ట్రెజరర్ డి.ప్రసాద్, మెంబర్లు ఈశ్వర్ కుమార్, ఎల్. గోపి, ఎం.వి గిరి,లోకేష్, జి.రమణ,రాజు, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎం సుధాకర్ మాట్లాడుతూ స్టేడియం పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి గురించి మంత్రి గంటా శ్రీనివాసరావుతో చెప్పినట్లు తెలిపారు. గంటాను బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు కలిసి మాట్లాడుతాం అని తెలిపారు.

## మోడీ సభ విజయవంతం చేయాలి

గాజువాక : మార్చి 1న విశాఖలో జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, మాజీ మేయర్ పులుసు జనార్ధన్‌రావు అన్నారు. గాజువాకలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సభకు విచ్చేయనున్నారని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోళీ శంకరరావు, వివిఎన్ఎం రాజా, డాక్టర్ శేషుప్రసాద్, శశిధరన్‌పిళ్లై తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌లో భద్రత పటిష్టం

పెదగంట్యాడ : పివోకెలో భారత సైన్యం పాక్ ఉగ్రవాద స్థావాలపై దాడులు చేసిన క్రమంలో స్టీల్‌ప్లాంట్‌లో భద్రతను మరింత పటిష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉక్కు సీఐఎస్ఎఫ్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. స్టీల్‌ప్లాంట్ ప్రధాన గేటు, విస్తరణ గేటు, బీసీ గేటు వద్ద అదనపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని నియమించారు. ప్లాంట్‌లోకి వెళ్లే ప్రతి ఒక్కరిని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా చేసిన తరువాత మాత్రమే ప్లాంట్‌లకి అనుమతిస్తున్నారు. అదే విధంగా ప్లాంట్‌లో ప్రతి విభాగం వద్ద అదనపు సిబ్బందిని నియమించారు. ఎప్పుడైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే సీఐఎస్ఎఫ్ అధికారులకు, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు ఉద్యోగులకు సూచించారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఉజ్వల భవిష్యత్

పెదగంట్యాడ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఉజ్వల భవిష్యత్ ఉందని ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (మిల్స్) కెకె ఘోష్ అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో మంగళవారం జీఎం రాయ్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌లో విశేష అనుభవం కలిగిన అధికారులు, ఉద్యోగులు ఉన్నారని, వీరిందరి కృషితోనే ప్లాంట్ ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ప్లాంట్ మరింత అభివృద్ధి చెందేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో డీజీఎంలు గౌతమ్, సుదర్శనం, ఏజీఎం హాల్డర్, కార్మిక నాయకులు గంధం వెంకటరావు, పైడిరాజు, విల్లూరు మహాలక్ష్మి నాయుడు, రఫీ, ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కనులు విందుగా గ్రామదేవత పండుగ



పరవాడ: పరవాడ మండలము చీపురుపల్లి పంచాయితీలోగల శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మ తల్లి జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు వేకువజాము నుండే అలయానికి చేరుకొని ప్రత్యేకపూజలు చేసారు. వైసిపినియోజకవర్గఇనచార్జి అన్నంరెడ్డిఅదీప్ రాజ్, వరుదు కళ్యాణి, రాష్ట్ర వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, 55వ వార్డు ఇన్‌చార్జి బట్టు సన్యాశిరావు, బురదరాజు తథితర్లు అమ్మవారిని దర్శించికొని ప్రత్యేక పూజలు చేసారు. మద్యహ్నం ఏర్పాటు చేసిన అన్నసమారాధనకు విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో భక్తులు పోల్గోనీ అమ్మవారిప్రసాదాన్ని స్వీకరిం చారు. అనంతరము సాయంత్రము ఏర్పాటు చేసిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరవాడ సిఐ పైడిపు నాయుడు అద్వర్యంలో బారీ బందోబస్తు ఏర్పాటుచేసారు.

## సి.ఐ.టి.యు. ఆద్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు దర్నా

భీమునిపట్నం: స్థానిక తహసీల్దార్ కార్యలయం వద్ద సి.ఐ.టి.యు. ఆద్వర్యంలో మధ్యాహ్న బోజన కార్మికులు దర్నా నిర్వహించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం, మండలాల్లో వున్న మధ్యాహ్న పదకం నిర్వాహకులు యొక్క వేతనాలు, బిల్లు బకాయులు ప్రభుత్వం ఇప్పటి వరకూ చేలించలేదని ప్రభుత్వం కొత్తగా పెంచిన వేతనం కూడా ఇంకా చెల్లించలేదని, వారం రోజులుగా పప్పు గుడ్డు పంపించడం లేదని వారు తేలిపారు. అలాగే గ్యాస్‌కి పూర్తి సబ్సిడి ఇవ్వాలని,మెనూ చార్జీలు పెంచాలని, ప్రమాద భీమా కలిపించాలని, పప్పులు గుడ్డు పంపిణి చేయాలని, ప్రతీ నెల ఐదువ తారీఖు లోపు జీతాలు ఇవ్వలని అలగే గుర్తింపు కార్డు ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ఈ దర్నాలో సి.ఐ.టి.వు భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి , రవ్వ నరసింగరావు, బి.రాంబాబు, కోరాడ రమణమ్మ, డి.రాము, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళవలస టిడిపి ఎం.పి.టి.సి. వైసిపి లో చేరిక



భీమునిపట్నం: స్థానిక వై.సి.పి.పార్టీ కార్యాలయంలో భీమిలి మండలం తాళ్ళవలస తెలుగుదేశం ఎం.పి.టి.సి కాకర లక్ష్మి ఆమె భర్త కాకర ఎల్లారావు, టి.డి.పి. యూత్ అదికార ప్రతినిధి దంతులూరి. సిద్దార్ధ వర్మ, ఆరు, ఏడు వార్డు మెంబర్‌లు గొలగాని. రామసూరి, పాసి.అప్పలనర్సయ్య, గొలగాని.సూరిబాబులు వైకాపాలో మంగళవారం జాయన్ అయ్యారు. వీరికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు భీమిలి వైకాపా సమన్వయ కర్త ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైకాపా కండువా వేసి పార్టీ లోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయుకులు యలమంచిలి.సూర్యనారాయణ, సన్నిబాబు, వేణురాజు, సన్నిబాబు, అక్కరమాని. అప్పల నాయుడు, రమణ, సాగి అప్పల నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఇఒల సమస్యలపై వ్యవసాయ శాఖ జె.డి. ఆఫీసు వద్ద ఆందోళన



విశాఖపట్నం: వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఎం.పి.ఇ.ఒ (బహుళ ప్రయోజన విస్తరణ అధికారి)లకు ఉద్యోగభద్రత కల్పించాలని 2వరోజు పిఎం పాలెంలో ఉన్న వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కొనసాగించడమైనది. ఈ ధర్నాకు మద్దతుగా సిఐటియు నాయకులు వి.వి.శ్రీనివాసరావు, అప్పలరాజులు పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజులుగా చేస్తున్న ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా ఉద్యోగులను వీదులు పాలు చేసిందన్నారు. డిప్లమో, డిగ్రీలు చేసిన ఎంపిఇఒలకు కేనీసం వేతనాలు లేకుండా, ఎప్పుడు ఉద్యోగం పోతుందోనని అందోళనలో ఉన్నా ప్రభుత్వం స్పష్టమైన హామీనివ్వకపోవడం అన్యాయం అన్నారు. పైగా ఆందోళన చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తామని, జిల్లా కలెక్టర్, జె.డి.లు బెదిరింపులకు దిగడాన్ని సిఐటియు తీవ్రంగా ఆక్షేపించింది. పని భద్రత కావాలని , ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేయడం కూడా సహించకపోవడం దుర్మార్గం అన్నారు. సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాలో ఆందోళన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రిని, జిల్లా మంత్రి గంటాశ్రీనివాసరావు కలిసి సమస్యను విన్నవించినా నేటికీ ఎటువంటి హామీ రాలేదన్నారు.

ఈ ధర్నాకు జనసేన నాయకులు కృష్ణ, ఎఐటియుసి నాయకులు పి.రమణ, లోక్‌సత్తా నాయకులు శ్రీనివాస్ తదితరులు మద్దతు తెలియజేశారు. ఎంపిఇఒ యూనియన్ జిల్లా అధ్యక్షులు అప్పలనాయుడు, శ్రీనివాస రావు, శ్రీరాంమ్మూర్తి తదితరులు నాయకత్వం వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో "నిజాయితీ"కి పట్టంకట్టండి

### ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాష్టారు

కాకినాడ : మార్చి 22న జరగనున్న ఉభయగొదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్ఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు దూరంగా ఉండి నిజాయితీ పరులను గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్ఎల్‌సి రాము సూర్యారావు పిలుపునిచ్చారు. కాకినాడ యుటిఎఫ్ హోమ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యుటిఎఫ్, ఇతర ప్రజాసంఘాల ద్వారా గెలిచిన ఎమ్.ఎల్.సిలు శాసన మండలిలో ప్రోగ్రసివ్ డెమెక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా ఏర్పడి ప్రజాసమస్యలపై నిరంతరాయంగా పని చేస్తున్నారన్నారు. దాదాపుగా 35 ఏళ్ళ ఉపాధ్యాయ ఉద్యమంలో, జెఎసి సెక్రటరి జనరల్‌గా పని చేసిన అనుభవం ఉన్న ఇళ్ళ వెంకటేశ్వరరావు(ఐవి) అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో యుటిఎఫ్ రాష్ట్రగౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎన్.అరుణ కుమారి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, కామేశ్వరరావు, ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకూ నవరత్నాలు

### అవగాహన కలిగించిన
### సౌత్ మైనారిటీ నాయకుడు ఎం.డి. ముజీబ్ ఖాన్
### వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 25వ వార్డులో రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమాన్ని సౌత్ మైనారిటీ నాయకుడు ఎం.డి. ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డులోని గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలుపై పూర్తిఅవగాహన కల్పిస్తూ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ప్రజల పూర్తి మద్దతును ఇవ్వాలని వారు ప్రచారం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చి జగనన్న ముఖ్యమంత్రి అయిననాడే అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతాయని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు బీసీ సెక్రటరీ మణి కుమార్, పార్లమెంటు బీసీ జనరల్ సెక్రటరీ వెంకట్, 25వ వార్డు సీనియర్ నాయకుడు సతీష్, కమల్, షాజిద్, రమణ, 23వ వార్డు సీనియర్ నాయకుడు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సైట్ అనుమతులపై అవాస్తవాలు తగదు : వైయస్సాఆర్ నేత చిన్నశ్రీను



విజయనగరం : బాక్సైట్ త్రవ్వకాలకు దివంగత ముఖ్యమంత్రి డా॥ రాజశేఖరరెడ్డి ఇచ్చిన ఉత్తర్వులను చంద్రబాబునాయుడు రద్దుచేసి గిరిజనులహక్కులు పరిరక్షించారని మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిషోర్‌చంద్రదేవ్ చంద్రబాబును కొనియాడడాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) అన్నారు.సోమవారం స్థానిక సత్యా కార్యాల యంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజకీయమేధావిగా.రాజనీతిజ్ఞుడుగా మేమంతా కిశోర్‌చంద్రదేవ్‌ను గౌర విస్తాం కాని అవాస్తవాలను మాత్రం అంగీకరించలేమన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు 274 ప్రకారం షెడ్యూల్డు ప్రాంతాలలో వనరులు, భూములు పైన గిరిజనులకు తప్ప ఇతరులకు హక్కులుండవన్నారు. ఈ మేరకు 2000 మే 24న గిరిజన సలహామండలి కూడా గిరిజనులకు తప్ప గిరిజనేతరులకు హక్కులుండవని స్పష్టం చేసిందన్నారు. షెడ్యూల్డు ప్రాంతంలో గల భూములు, వనరులు ఇతరులకు కట్టబెట్టే ఆలోచనతో చంద్రబాబునాయుడు 2015లో చట్టాన్ని సవరించిన విషయాన్ని కిషోర్‌చంద్రదేవ్ గ్రహించాలన్నారు. చంద్రబాబునాయుడు చేసిన చట్టసవరణకు వ్యతిరేకంగా గిరిజన ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున చేసిన ఆందోళనకు బయపడి సవరణ చట్టాన్ని చేతనావస్థలో ఉంచారు తప్ప రద్దు చేయలేదన్నారు.కిషోర్‌చంద్రదేవ్ వాస్తవాలను విస్మరించడం బాధగా ఉందన్నారు.రాష్ట్రానికి పరిశ్రమలు రావాలని గిరిజనప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్ గిరిజన సలహామండలి ఇచ్చిన ఉత్త ర్వులను రద్దు చేసారని, చంద్రబాబు నాయుడు 2015లో జీఓ నెంబర్ 97 జారీచేసి బాక్సైట్ త్రవ్వకాలకు అనుమతులిచ్చారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. చింతపల్లి ప్రాంతంలో సుమారు 3030 ఎకరాల భూములలో బాక్సైట్ త్రవ్వకాలకు పూనుకున్నారన్నారు. ఇదంతా చంద్ర బాబు నాయుడు వలన జరిగిందన్నారు. ముఖ్యమంత్రి తన రాజకీయ స్వలాభం కోసం తాత్కాలిక ప్రలోబాలతో ప్రకటించిన పసుపుకుంకుమ, పెన్షన్లు పెంపు, రైతులకు చెల్లింపులు జరుపుతున్నారన్న విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. మొన్నటివరకు జగన్‌కు ఓటు వేస్తే కాంగ్రెస్‌కు వేసినట్లేనని, ఇప్పుడేమో బీజెపికి వేసినట్లేనని ఆరోపించడంలో అర్ధం లేదన్నారు. వైయస్ జగన్‌కు తెలంగాణా రాష్ట్ర సమితి ఎన్నికలకు పెట్టుబడులు పెడుతుందని ఆ డబ్బుతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఓట్లు కొనుగోలు చేస్తారని చంద్రబాబు చెప్పడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనన్నారు. విజ్ఞత కలిగిన ఓటర్లను ఆయన ఈ విధంగా అమ్ముడుపోయిన వారిగా ఆయన బావించడం ఆయన 40ఏళ్ళ రాజకీయ అనుభవం ఏమైందని శ్రీనివాసరావు ప్రశ్నించారు. వైసిపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో గూండాయిజం, రౌడీయిజం పెరిగిపోతుందని చెప్పుతున్న చంద్రబాబు తన పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చేస్తున్న రౌడీయిజంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. చంద్రబాబుపై పెట్టిన కేసులను విచారణకు అడ్డుతగిలికోర్టులనుండి స్టేఉత్తర్వులను తెచ్చుకున్న విషయం గ్రహిస్తే మంచి దన్నారు.చంద్రబాబునాయుడు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఎండకడుతూ వస్తుందన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు,దేశం నాయకుల అవినీతిని ఎండగడుతున్న సాక్షి దినపత్రికపై చంద్రబాబునాయుడు అక్కస్సు వెల్లగక్కుతూ రానున్న ఎన్నికలలో చంద్రబాబు ఓటమి ఎంతనిజమో వైసిపి విజయంకూడా అంతే నిజమన్నారు.

# 77వ రోజుకు చేరిన దీక్షలు

అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం విషయమై జరుగుతున్న దీక్ష 77వ రోజుకు చేరింది. జనసేన నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్ష రైతులకు పూర్తి పరిహారం చెల్లించి, ప్రభుత్వం ఈ భూములు సేకరించాలని డిమాండ్ చేస్తూ రైతులతో పాటు సీతారాం నాయకత్వంలో గ్రామ రైతులు , మండల జనసేన నాయకులు చేస్తున్న ఈ దీక్షకు మద్దతు తెలిపాలని ప్రభుత్వం స్పందించక పోతే ఢిల్లీలో జంతర్‌మంతర్ లో వి జయవాడలో ధర్నా చౌక్ వద్ద దీక్షలు చేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకు వెళ్లినా, ఎటువంటి కదలిక లేకపోయినా, స్థానిక రైతులకు న్యాయం జరిగే వరకు రిలే నిరాహార దీక్షలె కొనసాగుతాయని జనసేన నాయకులు కొణతాల సీతారాం తెలిపారు.

### ద్వా.నా.శాస్త్రి మృతి
# సాహితీలోకానికి తీరని లోటు

విజయనగరం: ప్రముఖ సాహితీవేత్త, రచయిత ద్వా.నా.శాస్త్రి ( ద్వాదశి నాగేశ్వర శాస్త్రి) మృతి సాహితీ లోకానికి తీరని లోటు అని తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లాతో ద్వా.నా.శాస్త్రికి విడదీయరాని బలమైన అనుబంధం ఉందని ఆయన విజయనగరంలో జిల్లాలో పలు సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొన్నారని 2012 జూలై 1వ తేదీన వెయ్యినవలలు రాసి చరిత్రలో నిలిచిన కొవ్వలి లక్ష్మీనరసింహం జయంతిని పురస్కరించుకొని కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నేను రాసిన " వెయ్యి నవలల కొవ్వలి " అనే పుస్తకాన్ని ద్వా.నా.శాస్త్రి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి, మానాప్రగడ శేషశాయిలతో కలసి ఆవిష్కరించారు. 2015 ఫిబ్రవరిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని అలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ద్వా.నా.శాస్త్రికి జీవితకాల సాఫల్య పురస్కారాన్ని ప్రదానం గావించామని ప్రకటనలో పొందుపరచారు. సాహిత్య సత్యసాచి, ప్రముఖ సాహితీవేత్త ద్వా.నా.శాస్త్రి అకాల మరణానికి స్థానిక విజయభావన సాహిత్య సంస్థ ప్రగాఢ సంతా పాన్ని ప్రకటించింది. సంస్థ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఏ.గోపాలరావు మాట్లా డుతూ విజయ భావన ఉగాది పురస్కారగ్రహీత ద్వా.నా.శాస్త్రి మృతి సాహితీలోకానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి కలిగి దివ్యత్వాన్ని పొందాలని తెలిపారు.

# ఏవియేషన్‌లోకి అదానీ

న్యూఢిల్లీ: విమానయాన రంగంలోకి అదానీ గ్రూప్ అడుగుపెట్టింది. కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు.. ప్రైవేటీకరణ కోసం పెట్టిన ఆరు ఎయిర్‌పోర్టుల బిడ్డింగ్‌లో ఐదింటిని సొంతం చేసుకున్నది. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సీనియర్ అధికారి తెలిపారు. అహ్మదాబాద్, తిరువనంతపురం, లక్నో, మంగళూరు, జైపూర్ ఎయిర్‌పోర్టులను ఈ బిడ్డింగ్‌లో అదానీ గ్రూప్ గెలుచుకున్నదని సదరు అధికారి స్పష్టం చేశారు. గౌహతి ఎయిర్‌పోర్టు కోసం బిడ్డింగ్‌ను మంగళవారం తెరుస్తామని ఆయన చెప్పారు. పర్-ప్యాసింజర్ ఫీ ఆధారంగా విజేతలను ఏఏఐ ప్రకటించింది. 50 ఏండ్లపాటు ఈ విమానాశ్రయాల ఆధునికీకరణ పనులు, నిర్వహణ అదానీ గ్రూప్ చేయాల్సి ఉంటుందని వెల్లడించింది.ఎయిర్‌పోర్టుల బిడ్డింగ్‌లో అదానీ గ్రూప్ దాఖలు చేసిన పర్-ప్యాసింజర్ ఫీ.. ఇతర పోటీ సంస్థలకు అందనంత స్థాయిలో ఉన్నది. దీంతోనే ఏకంగా ఐదు విమానాశ్రయాల ఆధునికీకరణ, నిర్వహణ పగ్గాలను చేజిక్కించుకున్నది. ఏఏఐ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు కోసం రూ.177, జైపూర్ విమానాశ్రయం కోసం రూ.174 చొప్పున ప్యాసింజర్ ఫీలను గౌతమ్ అదానీ సారథ్యంలోని అదానీ గ్రూప్ సమర్పించింది.

## సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు



సీతమ్మధార : ఉగ్రవాదాన్ని తుద ముట్టించడం లో భారత్ చేపట్టిన మెరుపుదాడి విజయవంతం అయిందని, ఈ విషయం లో భారతజాతి యావత్తు మన సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు సీతమ్మధార ఎతీఎ కాలనీలో గల భారత మాత విగ్రహం వద్ద సోషల్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో పలువురు సాహితీ వేతలు మాజీ సైనికులు జై బోలో భారత్ పేరుతొ కార్యక్రమం నిర్వహించారు. జై జవాన్ జై భారత్ అంటూ నినాదాలు ఇచ్చారు సోషల్ మీడియా క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు సన్ మూర్తి , మాజీ సైనిక సంఘం ప్రతినిధి కొల్లిమల్ల శ్రీను, సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ తదితరులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని తరిమి కొట్టడంతో భారత్ ముందుందని యావత్ ప్రపంచానికి నేడు తెలిజేసిందని అన్నారు. తీవ్రవాదాన్ని కుక్కట వేళ్లతో పేకళించాలిసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాహితం అధ్యక్షుడు గుండు అప్పలరాజు, రచయిత్రి హర్షవల్లి పేర్కొన్నారు.యావత్ భారత దేశం ముక్త కంఠంతో వీరోచితంగా పోరాడిన జవాన్లకు వాయుసేనకు హర్షం ప్రకటించిందని వెల్లడించారు. ఈ సమావేశంలో టాక్స్ కన్సల్టెంట్ లు తిలకపట్నాయక్, ప్రసాద్, సత్యనారాయణ లు పాల్గొని భరతమాత కు జై అని నినాదాలు ఇచ్చారు.

## రఫేల్ తీర్పు పునఃసమీక్షకు సుప్రీం సమ్మతి

దిల్లీ: రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు విషయంలో ఇచ్చిన తీర్పును బహిరంగ న్యాయస్థానంలో పునఃసమీక్షించేందుకు సుప్రీం అంగీకరించింది. దీంతోపాటుగా కేంద్రం పెట్టుకొన్న అర్జీని, ఇతర అభ్యర్థనలపై కూడా వాదనలు వినేందుకు న్యాయస్థానం సిద్ధమైంది. 36 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు విషయంలో భారత్, ఫ్రాన్స్ మధ్య కుదిరిన ఒప్పందంలో అవకతవకలున్నాయంటూ గతంలో కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై గతేడాది డిసెంబరు 14న అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దీన్ని పునః సమీక్షించాలంటూ మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా, అరుణ్‌శౌరీ కలిసి ఒక పిటిషన్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మరో పిటిషన్ దాఖలు చేశారు.

## మళ్ల యూత్ ఆత్మీయ సమావేశం



ములగాడ: జీవీఎంసీ 48 వార్డు ఇండస్ట్రియల్ కొనలి లో మళ్ల యూత్ ఆత్మీయ సమావేశం వార్డు యూత్ అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్ ఫేర్ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మళ్ల అనుష్క పాల్గొని మాట్లాడుతూ యువత మనదేశానికి ఎంతో అవసరమని దేశ అభ్యున్నతికి యువతి ప్రధాన పాత్ర పోషిస్తున్నారని రాజకీయాలను శాసించే సత్తా ఒక్క యువతకే ఉందని అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో మన భారత దేశం మరింత ముందుకు సాగుతుందని రానున్న ఎన్నికల్లో మంచిది కోరి ప్రజలకు సేవచేసే నాయకుడిని ఎన్నుకోవాలని నిత్యం ప్రజలు అందరికీ అందుబాటులో ఉండే ప్రజా నాయకులను మనం ఎన్నుకోవాలని ఆమె అన్నారు

ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి 48 వ వార్డు అధ్యక్షులు వాసు మళ్ల ధనాలత కొల్లి నూకరెడ్డి దాసరి రవి పిలా అనంతు పత్తిరావు హనుమంతు రావు కమలా మళ్ల టీం హరి ప్రసాద్ రవికుమార్ శివ చట్టి నూకరాజు అరవింద్ దేవి వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రామలయానికి కె.కె. రాజు కుర్చీలు వితరణ



విశాఖపట్నం : మంగళవారం 35 వ వార్డులో వార్డు లో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పర్యటించి శాంతినగర్ లో రామాలయం గుడి, శ్రీ శ్రీ శ్రీ గణేష్ సేవా సంఘం వారికి కుర్చీలు విరాళంగా అందజేసారు ఈ కార్యక్రమంలో 35 వార్డు అధ్యక్షులు కటుమురి సతీష్, పామోటి బాబ్జీ,సేనాపతి అప్పారావు, డి.నరసింగరావు,స్వామి నాయుడు, యస్.శ్రీను,కె.సతీష్,రాఘవులు, కె.చిన్నా,సుజాత,జి.కృపా,పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మాజీ మహిళా
# కార్పొరేటర్ దారుణహత్య





విశాఖపట్టణం: కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా కార్పొరేటర్ ఒకరు దారుణ హత్యకు గురయ్యారు. నగరంలోని అక్కయపాలెం ఎన్జీవోస్ కాలనీలో పద్మభాస్కర అపార్ట్ మెంట్‌లో 5వ ఫ్లోర్‌లో విజయారెడ్డి నివాసముంటున్నారు. అయితే... బాత్‌రూంలో రక్తపు మడుగులో ఆమె ఉండడాన్ని గమనించిన చుట్టు పక్కల వారు స్థానిక పోలీసులకు సమాచారమందించారు.

కాగా... మంగళవారం ఉదయం అపార్టుమెంట్ లో ఫ్లాట్ కొనుగోలు పేరుతో కొందరు వ్యక్తులు ఆమె వద్దకు వచ్చారని, వారే ఈ దారుణానికి పాల్పడి ఉంటారని స్థానికులు తెలుపుతున్నారు.

పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి హత్యకు పాల్పడిన వారిని పట్టుకు నేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

### ఇమ్రాన్ ఖాన్.. షేమ్ షేమ్ పాక్ పార్లమెంట్‌లో ప్రతిపక్షాల రచ్చ

ఇస్లామాబాద్: భారత వైమానిక దళం పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై చేసిన వైమానిక దాడుల్ నేపథ్యంలో ఆ దేశ పార్లమెంట్‌లో రచ్చ జరుగుతోంది. ప్రతిపక్షాలు పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పనితీర్ను ఎగతాళి చేశాయి. పీటీఐ (పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్) మంత్రులు భారత్ చేపట్టిన మెరుపు దాడి గురించి ప్రస్తావిస్తుండగా ప్రతిపక్ష పార్టీలు ఇమ్రాన్ ఖాన్ షేమ్ షేమ్ అంటూ ఎద్దేవా చేశాయి. దాంతో పార్లమెంట్‌లో ఇరు పార్టీల నేతల మధ్య వాదనలు జరిగాయి. మరోపక్క ఈ దాడి గురించి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ.. సరైన సమయం చూసుకుని బదులిస్తామని ప్రకటించారు.




# జిఎస్‌టి.. సరళీకృత మరియు సులభతరమైనది



విశాఖపట్నం: సంస్థల యాజమాన్యాల పన్ను నిర్వాహకులు, అకౌంటెంట్, పన్ను చెల్లింపుదారునకు సులభతరముగా, ఉపయోగకరంగా రూపొందించబడిన జిఎస్‌టి (సరళీకృత మరియు సులభతరమైనది). పూర్తి సమాచారంగా కలిగిన పుస్తకాన్ని డక్కన్ లా హౌస్ వారు ఆవిష్కరించారు. ఏపీ రాష్ట్ర పన్నుల జాయింట్ కమిషనర్ కె. నాగేంద్ర స్వీయరచనలో ఈ జీఎస్‌టి పుస్తకం రూపొందించబడినది. ఈ పుస్తకావిష్కరణకు ఏపీ సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ చీఫ్ కమిషనర్ బి. హరేరామ్, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం. తిరుమల కృష్ణబాబు, సీఎంఆర్ గ్రూప్స్ అధినేత మావూరి వెంకట రమణ, దసపల్లా హెూటల్స్ అధినేత రాఘవేంద్రరావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి పుస్తక రచయిత కె. నాగేంద్ర మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రతి పన్ను నిర్వాహకుడు అకౌంటెంట్ పన్ను చెల్లింపుదారునకు చాలా ఉపయోగంగా రూపొందించబడిన ఏకైక పుస్తకం. ఇందులో ఏపీ జీఎస్‌టి చట్టం నిబంధనలు 2017, ఐజిఎస్‌టి చట్టం, నియమాలు, ప్రొసీజర్లు సూచించిన ఫారాలు, ఎప్పటికప్పుడు జారీ చేసిన నోటిఫికేషన్లు ఉన్నాయి. ప్రతీ సెకనుకూ పక్కనే సంబంధించిన రూల్ నెంబరుతోపాటు ఫాం నెంబరు కూడా పేర్కొనడం వలన పాఠకుడు ప్రతివిషయాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుంటాడు. చట్టంకింద ఎప్పటికప్పుడు జారీచేయబడిన నోటిఫికేషన్ లను క్రింద ఫుట్ నోట్ రూపంలో ఇవ్వడం విశేషం. దీనివల్ల చట్టంలోని ప్రతీ అంశం యొక్క గత ప్రస్తుత స్థితి తెలిసి అవగాహనను పెంపొందిస్తుంది.



ప్రతీ నోటిఫికేషన్‌ను సంక్షిప్త సమాచారం మరియు క్యూఆర్ సంకేతాలతో లింక్ చేయడం ఈ పుస్తకం ప్రత్యేక లక్షణం. అన్ని నోటిఫికేషన్‌లను క్యూఆర్ సంకేతాలు ద్వారా చూడవచ్చు. 24.02.2019 వరకు సిబిఐసి ద్వారా జారీ చేయబడిన 200 కన్నా ఎక్కువ నోటిఫికేషన్లు క్యూఆర్ సంకేతాలు ద్వారా అందించడం వలన సంక్షిప్తంగానే కాక ఇదే విధంగానూ ఉండి ఈ పుస్తక ప్రయోజనాన్ని అధికం చేశాయి.

జీఎస్‌టీ చట్టం సంక్లిష్టమైనది అని భావించినప్పటికీ మెజారిటీ టాక్స్ మన్, టాక్స్ ప్రాక్టీషనర్, పన్ను చెల్లింపుదారులు కొన్ని విభాగాలు/ నియమకాలను మాత్రమే ఉపయోగిస్తారు. రిజిస్ట్రేషన్లను ఎలా తీసుకోవాలో, ఎలా పన్నులు చెల్లించాలో ఎలా వేబిల్లులను రూపొందించాలో మరియు ఎలా రిఫండ్ దరఖాస్తు చేయాలో మొదలైన అంశాలు మెజారిటీకి ఉపయోగపడేవి. ఇవ అతి సరళంగా, సులభంగా రూపొందించబడి పుస్తకానికి వన్నెతెచ్చాయి.

ఈ కార్యక్రమంలో జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ (డాబాగార్డెన్స్) ఆర్ మధుసూధనరెడ్డి మరియు మూడు జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ సిబ్బంది, నగరానికి చెందిన పలువురు వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నారు. అనంతరం హాజరైన పలువురు ప్రముఖులకు సన్మాన కార్యక్రమం జరిగింది.

# మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచాలి

- రెండో రోజు జరిగిన ప్రపంచ సముద్ర విజ్ఞాన సదస్సు
- అధునాత టార్పెడోలను, షిప్‌యార్డ్ నౌకల నమూనాలను ప్రదర్శన
- సదస్సు ప్రారంభించిన ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్



ఏ.యూ. మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా శాస్త్రవేత్తలు కృషిచేయాలని శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహిస్తున్న ప్రపంచ సముద్ర విజ్ఞాన సదస్సు రెండో రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం, విజ్ఞాన భారతి (న్యూఢిల్లీ) భారతీయ విజ్ఞాన మండలి (ఆంధ్రప్రదేశ్), సముద్ర విజ్ఞాన రంగంలో పనిచేస్తున్న వివిధ పరిశోధన సంస్థలు సంయుక్తంగా వరల్డ్ ఓషన్ సైన్స్ కాంగ్రెస్ (డబ్ల్యూఓఎస్‌సి) 2019ను నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ మత్సకారుల సమస్యలకు శాస్త్రీయంగా పరిష్కారాలను సూచించాలన్నారు. సముద్ర సంబంధితంగా పరిశోధనలు జరిపే వివిధ శాఖలు తమ పరిశోధన ఫలాలను మత్స్యకారులకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇన్‌కాయిస్ నిపుణులు టి.ఎం బాలకృష్ణన్ నాయర్ మాట్లాడుతూ సముద్ర సంబంధ సమాచారాన్ని నిత్యం 16 లక్షల మందికి అందించడం జరుగుతోందన్నారు. సముద్రంతో మత్స్యసంపద లభించే ప్రాంతాలు, సునామీ వంటి ఉత్పాతాలు సంభవించే అవకాశాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు.

మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అద్యక్షుడు పోలరాజు మాట్లాడుతూ సముద్రంలో వనరులు ఉన్నాయని, వాటిని గుర్తించి వెలికి తీయడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సదస్సు చైర్మన్ డాక్టర్ వి.ఎన్ సంజీవన్, విజ్ఞాన భారతి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయంత్ సహస్రబుద్దే తదితరులు ప్రసంగించారు. అనంతరం మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రెండో రోజు సదస్సుల్లో భాగంగా మంగళవారం ఉదయం జరిగిన ప్లీనరీ సెషన్‌లో సిఎస్ఐఆర్ విశిష్ట శాస్త్రవేత్త ఓషన్ డీఆక్సిజినేషన్ అంశంపై ప్రసంగించారు. సముద్రాలు వాతావరణంలోనికి అవసరమైన ఆక్సిజన్‌ను ఏ విధంగా అందిస్తున్నాయో వివరించారు.

అకట్టుకున్న సాంకేతిక ప్రదర్శన....

సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అన్‌కాయిస్ మత్స్యసంపదను గుర్తించడానికి వినియోగిస్తున్న సాంకేతితను, ఎన్ఎస్‌టిఎల్ అధునాత టార్పెడోలను, షిప్‌యార్డ్ నౌకల నమూనాలను ప్రదర్శించారు. వీటితో పాటు విజయనగరం, గోదావరి జిల్లాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన సాంకేతిక నమూనాలు ఆకట్టుకున్నాయి. ఆయిల్ స్పిల్‌ను నివారించడానికి అధ్యాపకులు చేసిన నమూనా, రోబో ఫిష్ నమూనాలు ఆలోచింపచేశాయి. సాంకేతికత ప్రగతికి ప్రతీకగా ఈ ప్రదర్శన సాగింది.





# అరుదైన రికార్డు వేటలో బుమ్రా



బెంగళూరు: టీమిండియా ప్రధాన పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. మరో రెండు వికెట్లు తీస్తే చాలు టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా అవతరిస్తాడు. రవిచంద్రన్ అశ్విన్ ఘనతను అధిగమిస్తాడు. విశాఖ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో బుమ్రా 16 పరుగులిచ్చి మూడు వికెట్లు తీశాడు. దీంతో అతడి ఖాతాలో వికెట్ల సంఖ్య 51కు చేరింది. సీనియర్ స్పిన్నర్ అశ్విన్ 52 వికెట్లతో ముందున్నాడు.

బెంగళూరు చిన్నస్వామి వేదికగా ఆసీస్‌తో కోహ్లీసేన బుధవారం రెండో టీ20లో తలపడనుంది. పదునైన యార్కర్లతో విజృంభించే బుమ్రా ఈ మ్యాచ్‌లో కనీసం ఒక వికెటైనా తీస్తాడు. అప్పుడు అశ్విన్‌తో సమఉజ్జీగా నిలుస్తాడు. రెండు వికెట్లు తీస్తే చరిత్ర సృష్టిస్తాడు.

పొట్టి క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన వీరుడిగా అవతరిస్తాడు. ఇక పాక్ ఆటగాడు షాహిద్ అఫ్రిది 98 వికెట్లతో ప్రపంచంలోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు.

# మిరాజ్‌ను చూసి తోకముడిచిన పాక్ ఎఫ్16

దిల్లీ: దాయాది దేశం పాకిస్థాన్‌కు భారత్ ఈసారి కాస్త గట్టిగానే బుద్ధిచెప్పింది. పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబులతో విరుచుకుపడింది.

భారత్‌కు చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానాలు మంగళవారం తెల్లవారుజామున నియంత్రణ రేఖను దాటి ఉగ్ర క్యాంపులపై దాడి చేశాయి. అయితే ఈ దాడిని ప్రతిఘటించేందుకు పాక్ యత్నించినప్పటికీ మన వాయుసేన బలగాన్ని చూసి తోకముడిచినట్లు తెలుస్తోంది.

పాకిస్థానీ ఎఫ్ 16 విమానాలు ప్రతిదాడికి దిగినప్పటికీ.. మిరాజ్ 2000 విమానాలను ఎదుర్కోలేక వెనక్కి వెళ్లిపోయినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కాగా.. తాజా ఆపరేషన్ వాయు సేన పశ్చిమ కమాండ్ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలుస్తోంది.

తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో భారత వాయుసేన ఈ దాడులను జరిపింది. దాదాపు వెయ్యి కిలోల పేలుడు పదార్థాలను ఉగ్ర శిబిరాలపై జారవిడిచింది. ఈ దాడుల్లో 200 నుంచి 300 మంది ఉగ్రవాదులు హతమై ఉంటారని భావిస్తున్నారు. కాగా.. ఈ దాడిని అంబాలా ఎయిర్‌బేస్ నుంచి చేపట్టినట్లు కొన్ని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.

# బీచ్‌వాలీబాల్ పోటీలకు సర్వంసిద్ధం

- విశాఖ వేదికగా ప్రపంచ స్థాయి పోటీలు
- పాల్గొననున్న 23 దేశాల క్రీడాకారులు
- పర్యవేక్షించిన రాష్ట్ర వాలీబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణబాబు



స్మార్ట్ సిటీ.. విశాఖపట్నం వేదికగా దేశంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రపంచ బీచ్ వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర వాలీబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణబాబు తెలిపారు. పోటీలు జరిగే రామకృష్ణ బీచ్ వద్ద మంగళవారం సాయంత్రం మీడియాతో ఆయన మాట్లాడారు. 23 దేశాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. 30 పురుషుల, 26 మహిళల జట్లు ర్యాంకింగ్ కోసం తలపడనున్నాయని పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు స్మార్ట్ సిటీకి ప్రత్యేక ఆకర్షణ కానున్నాయని చెప్పారు. ఐదువేల మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా తిలకించేందుకు ప్రత్యేకంగా గ్యాలరీలు నిర్మించినట్లు తెలిపారు 27వ తేదీ సాయంత్రం 5 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. రోజూ ఉదయం ఏడు గంటలకు మ్యాచ్ లు మొదలవుతాయన్నారు. తిరిగి మధ్యాహ్నం మూడు గంటలకు మొదలై రాత్రి పది గంటల వరకు జరుగుతాయని అన్నారు. విద్యుత్కాంతుల నడుమ జరిగే ఈ పోటీలు కోల్ కతాకు చెందిన లీజర్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ నిర్వహిస్తుందని తెలియజేశారు. విశాఖపట్నంలో స్పోర్ట్స్ అభివృద్ధి చేసేందుకు వీలుగా జీవీఎంసీ రెండు వారాలకుపైగా శ్రమించి కోర్టులు సిద్ధం చేసింద న్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వాలీబాల్ తరపున డాక్టర్ జియో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లీజర్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ ముఖ్య ప్రతినిధి దాస్ గుప్తా దగ్గర ఉండి ఏర్పాట్లు చూస్తున్నారని అన్నారు. భారత వాలీబాల్ సంఘం ఉపాధ్యక్షుడు ద్రోణాచార్య ఎ. రమణ రావు, కన్వీనర్‌గా జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టి.ప్రసన్నకుమార్, కార్యదర్శి ఎం వి మాణిక్యాలు, సహా పలువురు క్రీడా ప్రతినిధులు ఏర్పాట్లలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని చెప్పారు. విలేకరుల సమావేశంలో విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు.

# ఏపీకి అన్యాయం చేసిన వారితో జగన్ అంటకాగుతున్నారు

- తప్పుడు పనులే అజెండాగా వైకాపా పని
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి : ప్రతిపక్ష పార్టీ వైకాపా ఫ్యాన్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే దాని స్విచ్ మాత్రం తెలంగాణలో ఉందని, ఇందుకు సంబంధించిన ఫ్యూజ్ దిల్లీలో ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కేసీఆర్ మన రాష్ట్రానికి తెరాస కార్యకర్తలను పంపుతానంటున్నారని.. పంపాలనే తానూ కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అసమర్థ ప్రతిపక్షం ఉంది కాబట్టే వైకాపా బాధ్యతను కేసీఆర్ తీసుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని ద్వేషించి తీవ్ర అన్యాయం చేసిన వారితో జగన్ అంటకాగుతున్నారని మండిపడ్డారు. దీనికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

రాష్ట్రంలో తప్పుడు పనులే అజెండాగా వైకాపా పని చేస్తోందని.. వీటిని కార్యకర్తలు సమర్థంగా తిప్పి కొట్టాలని చంద్రబాబు సూచించారు.

ప్రజలు మోదీని భరించే పరిస్థితిలో లేరని చెప్పారు. బూత్ కన్వీనర్లు మరింత సమర్థంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎర్ర చందనం ఆదాయం పోయిందనే బాధతోనే వైకాపా అరాచకాలు సృష్టిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని.. ప్రజలు ఓట్లతోనే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఏపీని మరో బిహార్‌గా చేయాలని జగన్ కుట్రలు పన్నుతున్నానని విమర్శించారు.

తెదేపా అధికారంలో ఉంటేనే రౌడీయిజంపై ఉక్కుపాదం మోపగలమని.. వైకాపా అధికారంలోకి వస్తే గల్లీగల్లీకి రౌడీలు తయారవుతారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉద్రిక్తతలు పెంచేందుకు వైకాపా కుట్రలు పన్నుతోందని... చిత్తూరు, ఒంగోలు, దెందులూరు, కొండవీడు సంఘటనలే ఇందుకు సాక్ష్యాలని పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్‌లో వీళ్లే మతకలహాలు సృష్టించారని... ఇప్పుడు 13 జిల్లాల్లో కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు.

మహానాయకుడు సినిమా తెలుగుదేశం చరిత్రలో ఒక భాగమని.. తెలుగు జాతికి, తెలుగుదేశం పార్టీకి ఉన్న సంబంధాన్ని సినిమాలో చూపారని కొనియాడారు. సినిమాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని.. నాటి చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలవాలని ఆకాంక్షించారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com